WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం 14 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 227
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

**తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ

మిగతా 2 లో..



## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి


**రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు**

**ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు**

**కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్**

హైదరాబాద్,ఆగస్ట్13(సాక్ష్యం):తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ

మిగతా 2 లో..



# విస్తారంగా వర్షాలు

- భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్
- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు
- ఖమ్మం జిల్లాలో జోరు వర్షాలు
- ఆకేరు వాగులోని చెక్‌డ్యాం మీదుగా వరద నీరు
- గతేడాది వరదలు తలచుకుని ముందస్తు చర్యలు
- కడెం జలాశయానికి భారీగా వరద
- తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్
- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు
- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న

**నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది.**

నాగార్జునసాగర్,ఆగస్ట్13(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగర్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను

మిగతా 2 లో..

# నియామకం చెల్లదు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



న్యూఢిల్లీ,ఆగస్ట్13(సాక్ష్యం): సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ

మిగతా 3 లో..

## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(సాక్ష్యం): బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను

మిగతా 2 లో..

# యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు**

**ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు**

**యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు**



సిద్దిపేట,ఆగస్ట్13(సాక్ష్యం): యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా..

మిగతా 2 లో..

## గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా?

- 600 కోట్ల గుడ్ల అవినీతిపై ఆధారాలు చూపగలరా
- టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే మాట్లాడితే ఎలా
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై మండిపడ్డ అడ్లూరి



జగిత్యాల,ఆగస్ట్13(సాక్ష్యం): గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

మిగతా 3 లో..

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

**కనీస నిల్వలపై నిర్ణయం వాపస్**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(సాక్ష్యం): ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు-బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు- బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే

మిగతా 3 లో..



# సంపాదకీయం

## పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

# విస్తారంగా వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. జిల్లాలో రెండు రోజులుగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వరద రావటంతో పాలేరు జలాశయం మత్తడి దుంకి ప్రవహించింది. సాయంత్రం 18,500 క్యూసెక్కులకు వరద ఉధృతి పెరగటంతో అలుగు ఉప్పొంగుతోంది. ఆ స్థాయి వర్షాలు ఎగువనున్న చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలించి వరద రాకను పసిగట్టి ప్రజలకు సూచనలిస్తేనే ముప్పు తప్పుతుంది. ఈనెల 14నుంచి 17వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది.

అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్‌ప్రకటించారు. యంత్రాంగం కార్యస్థానంలో ఉండాలన్నారు. జిల్లాలోని



మున్నేరు ఎగువన కురిసి ఉంటే ఇప్పటికే వాగు ఉగ్రరూపం దాల్చేదే. ఆకేరు వాగులోని చెక్‌డ్యాం మీదుగా వరద నీరు పారుతోంది. పరిసరాల్లోని చెరువులు నిండటానికి సిద్ధంగా ఉన్నాయి. ఎగువ నుంచి వరద వస్తుండటంతో మున్నేరులో ప్రస్తుతం పది అడుగుల వద్ద నీరుంది. ఆకేరు పరిసరాల్లో వర్షం కురిస్తే రాత్రి వరకు 14అడుగులకు చేరుకుంటుందని నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మున్నేరు వరద విలయంతో గతేడాది సెప్టెంబరు 1న ఖమ్మం జిల్లాకేంద్రం అతలాకుతలమైంది. పరీవాహక కాలనీల్లోని ఇళ్లు నీట మునగటంతో జరిగిన నష్టం నుంచి పేదలు ఇంకా కోలుకోలేదు. నాటి విషాద దృశ్యాలను తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుందని, భారీ వర్షాలు కురవనున్నాయని తెలిస్తే వణుకు పుడుతోందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించటంతో అప్రమత్తమయ్యారు. గతంలో మున్నేరుకు వచ్చే వరదను అంచనా వేయకపోవటంతోనే రాత్రికిరాత్రే ఉపద్రవం ఎదురైంది. ఈసారైనా అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ఆకేరు వాగు,



కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు అప్రమత్తమై రెండు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 695.300 అడుగులకు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీటి విడుదల మరింత పెరిగే అవకాశం ఉందని

వెల్లడించారు. తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

# యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు



మొదటిపేజీ తరువాయి..

ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరణ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

మొదటిపేజీ తరువాయి..

నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ పక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు.

## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి



రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

### సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్13(సాక్ష్యం): రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు.

**బహిరంగ ప్రకటన**

ఇందువుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను శ్రీ షేక్ అబ్దుల్ ఖాజా బండే నవాజ్ తండ్రి షేక్ ఎ రషీద్ మరియు శ్రీమతి కోడ్మూర్ సానియా తబస్సుమ్ భర్త శ్రీ షేక్ అబ్దుల్ ఖాజా బండే నవాజ్, 1/203/53 APHB కాలనీ, ఆదోని, కర్నూలు 518301 వద్ద నివాసముంటున్న మేము ఆదోని వద్ద మా రిజిస్టర్డ్ ఒరిజినల్ సేల్ డీడ్‌లను డాక్యుమెంట్ నెం. 3403/1995 మరియు ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ బేరింగ్ డాక్యుమెంట్ నెం. 2924/1996, ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ బేరింగ్ డాక్యుమెంట్ నెం.2065/2009 మరియు అసలు రిజిస్ట్రీ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5876/2009ను 31.05.2025న పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికినట్లయితే, దయచేసి పైన పేర్కొన్న చిరునామాకు దానిని తిరిగి ఇవ్వండి లేదా 9848996425 నంబర్‌లో నన్ను సంప్రదించండి. ఇకపై పేర్కొన్న డాక్యుమెంట్(లు) దుర్వినియోగం చేయబడితే మేము బాధ్యత వహించ బోమని మేము ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

పేరు:
షేక్ అబ్దుల్ ఖాజా బండే నవాజ్
మరియు శ్రీమతి కోడ్మూర్ సానియా తబస్సుమ్.
చిరునామా: 1/203/53 APHB కాలనీ, ఆదోని,
కర్నూలు 518301.
కాంటాక్ట్ నంబర్: 7601047625 & 9515513530
తేదీ: 10.08.2025 స్థలం: ఆదోని

## గురుకులాలపై ఇంత దిగజారుడు
# విమర్శలా?

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోందని, టెండర్ ప్రక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జీఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని



అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టెండర్ ప్రక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# నియామకం చెల్లదు

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉంటుందని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తూనే జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా శ్రావణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, అలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం
### తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్టు13(సాక్ష్యం): వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉందొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

మొదటిపేజీ తరువాయి..

రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది.



గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలను సవరించింది. దీనిపై ఆర్బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.


**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN : U65923KL2010PLC039179
రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: ... ఫోన్ నంబరు: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా ... డిమాండ్ నోటీసు జారీ చేశారు ...

| క్ర.సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంపెర్షిత్ క్రెడిట్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించిన వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | వెలిది రామ్ బాబు /MLAP0109007785/ కరీంనగర్ | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, ... పిన్: 505530 ... | 19-05-2025 & రూ.367279/- | 12-08-2025 |
| 2 | కొడిం జ్యోతి / MLAP0109012479/ కరీంనగర్ | కరీంనగర్‌లోని కొత్తపల్లి ... పిన్: 505001 ... | 19-05-2025 & రూ.932838/- | 12-08-2025 |
| 3 | ఆర్ల అనూష / MHL01090030949/ కరీంనగర్ | ... పిన్: 505405 ... | 19-05-2025 & రూ.468775/- | 12-08-2025 |

తేదీ: 14 ఆగస్టు 2025 | ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**Canara Bank** A Government of India Undertaking
ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 85, ... సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/REC/REDM/HYMALABO/13(8)/ARMB/2025 Date: 07-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

శ్రీ కె జె సురేంద్రనాథ్ యాదవ్ (రుణగ్రహీత) ... జూబ్లీహిల్స్ ఇం.నం. 2-2-3/278 & 279, ... | శ్రీ కె జె సురేశ్ యాదవ్, ...

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

... రూ. 25,49,175.27/- ... 11.10.2024 ... 24.12.2024 ... 27.12.2024 ... 30.06.2025 నాటికి రూ. 28,49,789.07/- ...

(సెక్యూరిటీ ఆస్తుల వివరాలు)

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| హైదరాబాద్‌లోని విద్యానగర్‌లోని ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీలో ఉన్న 186.06 చదరపు గజాలు లేదా 155.60 చదరపు మీటర్లు మరియు 44.17 చదరపు గజాలు కలిగిన క్వార్టర్ సంఖ్యలు TRT-269 మరియు TRT-270 MCH నం. 2-2-3/278, 2-2-3/279 ... TRT-269 యొక్క సరిహద్దులు: ... TRT-270 యొక్క సరిహద్దులు: ... | శ్రీ కె జె సురేంద్రనాథ్ యాదవ్ (రుణగ్రహీత) మరియు శ్రీ కె జె సురేశ్ యాదవ్, (సహ రుణగ్రహీత & తనఖాదారు) |

తేదీ: 29-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్**
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ
జూన్ 30, 2025తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సంగ్రహం (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్) (రూ. లక్షల్లో)

| క్ర.సం. | వివరాలు | స్టాండ్ అలోన్ 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 | కన్సాలిడేటెడ్ 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 838.43 | 1,018.77 | 3,493.96 | 9,971.65 | 854.59 | 1,039.23 | 3,677.47 | 10,531.08 |
| 2 | ... | 171.81 | 155.00 | 23.01 | 298.60 | 187.75 | 165.84 | 186.48 | 802.34 |
| 3 | ... | 171.81 | 155.00 | 23.01 | 298.60 | 187.75 | 165.84 | 186.48 | 802.34 |
| 4 | ... | 128.57 | 101.58 | 17.42 | 21.47 | 140.07 | 109.40 | 135.42 | 574.07 |
| 5 | ... | | | | | | | | |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 |
| 7 | ... | | | | | | | | |
| 8 | ప్రాథమిక | 0.40 | 0.31 | 0.05 | 0.65 | 0.43 | 0.34 | 0.42 | 1.78 |
| | డైల్యూటెడ్ | 0.39 | 0.30 | 0.05 | 0.64 | 0.42 | 0.33 | 0.41 | 1.74 |

గమనిక: 1) జూన్ 30,2025తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ... 2) ... www.bseindia.com & (www.nseindi.com) ... www.prudentialsugar.com ...
తేదీ: 13.08.2025 ప్రదేశం: హైదరాబాద్ DIN: 00010142



**Canara Bank** A Government of India Undertaking
ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ... సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/ARMB/RN/JK/2507/2025 Date: 29-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

శ్రీ సూర్య జ్యోతి కళ్యాణ్, ... హైదరాబాద్, తెలంగాణ-500028 | శ్రీ సూర మోహన్ రావు, ... తెలంగాణ-500048
శ్రీమతి నిర్మల బొజ్జపల్లి, ... తెలంగాణ-500028 | శ్రీమతి నిర్మల బొజ్జపల్లి, భర్త సూర మోహన్ రావు, ... హైదరాబాద్, తెలంగాణ-500044
శ్రీ సూర మోహన్ రావు (హామీదారు) ... సంగారెడ్డి జిల్లా-500079.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

... రూ. 63,40,749.88/- ... 06.03.2023 ... 28.06.2023 ... 02.07.2023 ... 30.06.2025 నాటికి రూ. 68,32,757.81/- ...

(సెక్యూరిటీ ఆస్తుల వివరాలు)

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| బొజ్జపల్లి నిర్మల పేరు మీద హైదరాబాద్‌లోని పార్సిగుట్ట, ఎంసిహెచ్ ఈస్ట్ కాలనీలోని వార్డ్ నం.1, బ్లాక్ నం.9, EWS సైట్ II, విస్తీర్ణం: 71 చ.గజాలలోని క్వార్టర్ నం. 26, ఇం.నం. 1-9-252/9/26 ... సరిహద్దులు: ఉత్తరం: క్వార్టర్ నం. 22 EWS 1, దక్షిణం: 20 ఫీట్ వైడ్ రోడ్, తూర్పు: క్వార్టర్ నం. 25 EWS 1, పశ్చిమ: క్వార్టర్ నం. 27 EWS 1 | శ్రీమతి బొజ్జపల్లి నిర్మల భర్త ఎస్ మోహన్ రావు |

తేదీ: 29-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**Canara Bank** A Government of India Undertaking
ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ... సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/ARMB/RN/ZJ/29072025 Date: 29-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

M/s జవేరి జువెల్లర్స్, 5-9-311, 312 ... హైదరాబాద్, తెలంగాణ-500001 | M/s జవేరి జువెల్లర్స్, ... హైదరాబాద్, తెలంగాణ - 500064
శ్రీ అంకిత్ కుమార్ జాయల్, ... తెలంగాణ - 500029 | శ్రీ వినోద్ కుమార్ కెడియా, ... హైదరాబాద్, తెలంగాణ - 500004
శ్రీ అనిల్ కుమార్ జాయల్, ... తెలంగాణ - 500029 | శ్రీ అర్జున్ కుమార్ కెడియా, ... హైదరాబాద్, తెలంగాణ - 500004
శ్రీ నంద్ కిషోర్ గుప్తా, ... తెలంగాణ - 500029 | శ్రీ ఆశిష్ కెడియా, ... హైదరాబాద్, తెలంగాణ - 500004

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

... రూ. 5,62,67,123.68/- ... 02.06.2023 ... 22.09.2023 ... 25.09.2023 ... 30.06.2025 నాటికి రూ. 7,30,47,279.91/- ...

(సెక్యూరిటీ ఆస్తుల వివరాలు)

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| 1. గన్ ఫౌండ్రీ హైదరాబాద్ వద్ద పావని కమల్ కాంప్లెక్స్‌లోని ... 5-9-311, 312 & 5-9-794, 1314 ... | శ్రీ అనిల్ కుమార్ జాయల్ తండ్రి శ్రీ నంద్ కిషోర్ గుప్తా |
| 2. కెపహార్, బహదూర్‌పురాలోని సర్వే నం. 69, 70, 71, 72, 73 & 74, వార్డ్ నం. 19 ... నం. 19-5-16/3, 19-5-16/3/1, 19-5-16/4 ... | శ్రీ వినోద్ కెడియా తండ్రి ... శ్రీ అర్జున్ కెడియా ... శ్రీ ఆశిష్ కెడియా ... |

తేదీ: 29-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

## సన కాలేజీలో మాదక ద్రవ్యాల వినియోగంకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

కోదాడ ఆగస్టు 13 (సాక్ష్యం)

మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని





సన ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్తుపదార్థాలు ఉపయోగించినా, రవాణా చేసిన చట్ట రిత్యా నేరమన్నారు. మత్తు పదార్థాల కేసుల్లో విద్యార్థులు ఇరుక్కుంటే మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దుతామంటూ మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు నాగ ప్రసాద్ గోపిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట రామ్ రెడ్డి**

చౌటుప్పల్ ఆగస్టు 13 (సాక్ష్యం )

మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట రామ్ రెడ్డి బుధవారం నిషా



ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో కార్యాలయ సిబ్బంది బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గంజాయి మత్తు పదార్థాలు చాక్లెట్ రూపంలో వస్తున్నాయని, విద్యార్థులు వాటికి బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ తోటి వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఎవరికైనా డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య , ఆర్ఓ శ్రీధర్ రెడ్డి , అకౌంటెంట్ వరలక్ష్మి, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్ ,కార్యాలయ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొనడం జరిగింది.

## కోతుల భయంతో బిల్డింగ్ పైనుంచి దూకిన ఇంటర్ విద్యార్థి మృతి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 13:

కోతుల భయంతో ఓ నిండు ప్రాణం బలికొంది. ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాలప్రకారం.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోనిపెర్కిట్ లో గల కస్తూర్బా కళాశాల హాస్టల్ లో ఇయర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న కావేరి తండ్రి గణేష్, వయసు (16) సంవత్సరాలు, దుబ్బ ప్రాంతం నిజామాబాద్ కు చెందిన విద్యార్థిని ఈనెల ఐదవ తేదీన తెల్లవారుజామున సుమారు3:30 గంటలకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి హాస్టల్లోని వాష్ రూమ్ కి వెళ్లి వస్తుండగా కోతులు వెంటపడగా కావేరి భయపడి హాస్టల్ పోర్ట్ వాల్ ఎక్కి కిందకు దూక గా తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం మొదట స్థానిక %వీజీ% హాస్పిటల్ తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ లోని ప్రగతి హాస్పిటల్ తీసుకు తరలించారని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

కాగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుమారు 8:40 నిమిషాలకు గాయాలతో మృతి చెందిందని, మృతురాలి తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# యూరియా కోసం రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

### కాంగ్రెస్ ప్రభుత్వమే రైతు వ్యతిరేక ప్రభుత్వం : బిఆర్ఎస్ నాయకులు

ఖానాపురం ఆగష్టు13 (సాక్ష్యం న్యూస్ ):

రైతులకు సరిపడా యూరియా అందించకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంటే.. మరోవైపు యూరియా బస్తాలకు టోకెన్ల పేరుతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అటూఇటూ తిప్పుతూ అరిగోస పెడుతున్నారని బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ నాయకత్వం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటినుండి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే.. యూరియా కొరత... అని నానుడి ఉందని గుర్తు చేశారు. ఖానాపురం మండలంలో సాగు విస్తీర్ణంలో ఉన్న 30 వేల ఎకరాల్లో సగం భూములకు పట్టాలు లేవని గుర్తు చేశారు. పోడు భూముల్లో గిరిజనులకు మాత్రమే ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కు పత్రాలు కలిగి ఉన్నారని, అనేక ఏండ్లుగా బీసీ ఓసీలు సైతం పోడు భూములు సాగు చేస్తున్నారని వారిని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులుగా గుర్తించడం లేదా అని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించడం చేతకాక పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,కౌలు కాగితం తేవాలంటూ కొర్రీలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. 10 ఏండ్ల బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను ఏనాడు గోసపెట్టిన చరిత్ర లేదని రైతే రాజుగా నడిపిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. ఖానాపురం మండలంలో యూరియా కోసం రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ అధికారుల టోకెన్ల కోసం మూడు గంటలు, సహకార సంఘంలో రశీదు బిల్లు కోసం మరో మూడు గంటలు, యూరియా బస్తాల కోసం గోదాం వద్ద మరో మూడు గంటలు నిలబడితే ఒక్క రైతుకు వచ్చేది 2 యూరియా బస్తాలేనని దీనికి నానో యూరియా లింకు పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు సామాన్య రైతాంగాన్ని ఎండలో వానలో యూరియా కోసం లైన్లల్లో ఉంచి.. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లకు వెళ్లి మరి యూరియా బస్తాల టోకెన్లు ఇస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని దీన్ని పూర్తిగా మార్చుకోవాలని అధికారులను హెచ్చరించారు. అధికారులు ఇదే పద్ధతిని అవలంబిస్తే ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో బయటపెట్టి రైతుల చేతిలో గుణపాఠం చెప్పిస్తామని హెచ్చరించారు. రైతుగా తల్లిదండ్రులు యూరియా కోసం పడుతున్న కష్టాలను చూసి బడులకు పోతున్న పసిపిల్లలు సైతం యూరియా కోసం లైన్లల్లో ఉంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో అత్యధిక వ్యవసాయ విస్తీర్ణం గల



పాకాల ఆయకట్టు కింద యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని కనీసం యూరియా తెప్పించలేని పరిస్థితుల్లో ఉన్నాడా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ ఎస్ పార్టీకి చెందిన సొసైటీ చైర్మన్లను తప్పుడు మార్గం తొలగించడం కోసం కుచల బుద్ధి ప్రయోగించి జీవోలు తీసుకవచ్చిన స్థానిక ఎమ్మెల్యే కు రైతులకు యూరియా సరిపడా యూరియా అందించే స్థితిలో లేడా అని ప్రశ్నించారు.

రైతుకు ఇచ్చే రెండు బస్తాలకు ఒక నానో-యూరియా అంటగడుతున్నారన్నారు.ఇలా ఇవ్వాలని ఏమైనా ప్రభుత్వం నుండి జీవో వచ్చిందా అనేది వ్యవసాయ శాఖ అధికారులు తెలుపాలని డిమాండ్ చేశారు. బయటి మార్కెట్లో నానో యూరియాకు 150-160 రూపాయలు ఉంటే ప్రభుత్వం స్టాక్ పాయింట్ ద్వారా ఒక్క నానో యూరియాకు 225 రూపాయలు రైతు నుండి వసూలు చేస్తుందని ఇందులో 75 రూపాయలు ఎవ్వరి ఖాతాలోకి పోతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కంటే ఇప్పుడే యూరియా అధికంగా వచ్చిందని వ్యవసాయ అధికారి ప్రకటన ఇస్తుంటే.. ఇంతమంది రైతులు లైన్లలో ఎందుకు ఉంటారని ప్రశ్నించారు. రైతులందరూ నానో-యూరియాను బహిరంగంగా తిరస్కరించండని పిలుపునిచ్చారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రతి రైతుకుటుంబం, రైతుకు అండగా నిలిచే వారందరూ నిలదీయాలని పిలుపునిచ్చారు. మిమ్మల్ని యూరియా కోసం మండుటెండలో నిలబెట్టిన అధికార పార్టీని, అధికార పార్టీకి భజన కొట్టే స్థానిక నాయకులను ఇంటి గుమ్మం బయటే నిలబెట్టి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ బోగస్ మాటగా మారిందని.. వారం రోజుల్లో బోనస్ వేస్తున్నామని చెప్పిన ప్రభుత్వం పరార్ అయిందని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన ధాన్యానికి బోనస్ వెయ్యకుంటే.. రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు షేక్ మౌలానా, జాటోత్ బాలు నాయక్, గుగులోతు బాలు నాయక్, భూక్య వెంకన్న, బోడ పూలు నాయక్, బందారపు శ్రీనివాస్, మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు తమ ఇంటిపై త్రివర్ణ జెండా ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకోవాలి

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**

చౌటుప్పల్ ఆగస్టు 13 (సాక్ష్యం )

ప్రతి భారతీయుడు తమ ఇంటిపై త్రివర్ణ




పతాకాన్ని ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బుధవారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో కొందరు నకిలీ గాంధీలు వేషం వేసుకొని దేశాన్ని




అస్థిర్ణపరచాలని చాలామంది చూస్తున్నారని అన్నారు. వారందరికీ బుద్ధివచ్చే విధంగా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క యువకులు, విద్యార్థులు తమ ఇండ్లపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తావెంకట్రాంరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బిజెపి మున్సిపల్ అధ్యకురాలు కదారి కల్పన, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య, చినుకాని మల్లేశం, ఉప్పు బుచ్చయ్య, రిక్కల సుధాకర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, వినయ్ రెడ్డి, అంతటి నరేష్, పందుల శరత్, సంతోష్, పవన్, శివ, కార్తీక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర మరిచి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ

**బిజెపీ యువ మోర్చా నాయకుడు జూలూరి మనీష్ గౌడ్**

నర్సంపేట ఆగష్టు 13 (సాక్ష్యం న్యూస్ ) :

దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుంది అని ఎక్కడో ఢిల్లీలోని రాహుల్ గాంధీ అంటే ఇక్కడ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దాన్ని సమర్ధించి మాట్లాడడాన్ని భారతీయ జనతా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చోరీ జరిగింది నిజమైతే నర్సంపేట లో కూడా ఓట్ల చోరీ జరిగిందా అనే అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నామన్నారు. అదే నిజమైతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవు కదా అని అన్నారు. రాహుల్ గాంధీ ని ప్రజలు మర్చిపోయారు మీ కాంగ్రెస్ పార్టీ వారసులు రాహుల్ గాంధీ ప్రజా



సమస్యల మీద పోరాటం చేయడం తెలియదు. సుమారు 11 ఏళ్ల ప్రతిపక్ష పాలనలో ఉండి కూడా కనీసం ప్రజా సమస్యల మీద పోరాటం చేయలేదు అందుకే భారతదేశ ప్రజలు విశ్వగురు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరిచారన్నారు. ఇంకా 30 సంవత్సరాలు ఐనా రాహుల్ గాంధీ ప్రధాని కారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలి అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన భారతీయ జనతా పార్టీని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల మీద శ్రద్ధ పెట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన చేయాలని అన్నారు.ప్రపంచ నాయకుడు మోదీ మీద ఆధారం లేకుండా కుట్రపూరితమైన వ్యాఖ్యలు చేస్తే మీ కాంగ్రెస్ పార్టీకే అవమానమని అన్నారు.

# భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ఏర్పాటు**

**నిత్యం అందుబాటులో సిబ్బంది, అధికారులందరూ ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి**

**అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచన**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (సాక్ష్యం న్యూస్):

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని లిజిల్లా ( ఇన్చార్జి )కలెక్టర్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, మహబూబాబాద్-మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించి గత తేడాది పరివర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి




ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, మహబూబాబాద్, మరిపెడ పట్టణలలోని లోతట్టు ప్రాంతాలు, పెద్ద చెరువు, బంధం చెరువు, నిజాం చెరువు, తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, పాత భవనాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశు సంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలన్నారు, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని నిత్యం అందులో సిబ్బంది అందుబాటులో ఉంటారని భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ఆ కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు, అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) వసతి గృహాన్ని సందర్శించారు, వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రుచికరమైన వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, స్టోర్ గదిని కిచెన్ డైనింగ్ హాల్ స్టడీ రూమ్స్ లను సానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు రుచికరంగా తాగేద్దాం!



నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలన్నీ బయటకు వెళ్లిపోయి, అనారోగ్యాల బారిన పడే అవకాశం తగ్గుతుంది. అలాగే శరీర బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు. ఒకవేళ నీటిని ప్లెయిన్గా తాగడం ఇష్టం లేని వారు అందులో కొన్ని పదార్థాల్ని కలుపుకొని కూడా తీసుకోవచ్చు....నీళ్లు తాగే విషయంలో చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే రోజూ నిర్ణీత మొత్తంలో నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలన్నీ బయటకు వెళ్లిపోయి, అనారోగ్యాల బారిన పడే అవకాశం తగ్గుతుంది. అలాగే శరీర బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు. ఒకవేళ నీటిని ప్లెయిన్గా తాగడం ఇష్టం లేని వారు అందులో కొన్ని పదార్థాల్ని కలుపుకొని కూడా తీసుకోవచ్చు. ఫలితంగా నీటిని రుచికరంగా తయారు చేసుకోవడంతో పాటు మరిన్ని ప్రయోజనాల్ని కూడా పొందచ్చంటున్నారు నిపుణులు.

### కీరాదోస, పుదీనాతో..

ముందుగా మూడు కీరాదోస కాయల్ని, నాలుగు నిమ్మకాయల్ని తీసుకుని చక్రాల్లా కట్ చేసుకోవాలి. లీటరు నీటిలో ఈ ముక్కల్ని, కొన్ని తాజా పుదీనా ఆకుల్ని వేసి.. రెండు గంటల పాటు ఫ్రిజ్లో పెట్టాలి. అనంతరం నీటిని వడకట్టుకుని తాగడం వల్ల క్రమంగా బరువు తగ్గడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాల్ని కూడా సొంతం చేసుకోవచ్చు. ఈ నీరు శరీరంలోని మలినాల్ని, విషపదార్థాల్ని బయటికి పంపిస్తుంది. నిమ్మలోని ఆల్కలీన్ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పుదీనా జీర్ణశక్తిని మెరుగుపరిస్తే.. కీరాదోస చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### పండ్లతో..

నిమ్మ, ద్రాక్ష, యాపిల్, కివీ, అనాస.. వంటి పండ్లతో తయారు చేసిన పానీయం కూడా బరువు తగ్గడంలో ఎంతగానో తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీటిలో కొన్ని పండ్ల ముక్కల్ని వేయాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్లో కొన్ని గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత మిశ్రమాన్ని వడకట్టుకొనైనా తీసుకోవచ్చు.. లేదంటే ముందు పండ్లు తిని ఆ తర్వాత నీళ్లైనా తాగచ్చు. ఈ పండ్లలో ఎక్కువ మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైమ్లు శరీరంలోని విషతుల్యాలను తొలగించడంలో సహాయపడతాయి. అంతేకాదు.. జీవక్రియల్ని వేగవంతం చేసి శరీరంలోని మలినాల్ని బయటికి పంపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అలాగే వీటిలోని విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### దాల్చినచెక్కతో..

ఒక గ్లాస్ నీటిలో కొన్ని యాపిల్, దాల్చిన చెక్క ముక్కల్ని వేసి.. ఈ మిశ్రమాన్ని గంట పాటు ఫ్రిజ్లో ఉంచాలి. మరీ రుచిగా కావాలనుకున్న వారు యాపిల్, దాల్చిన చెక్క ముక్కల్ని కాస్త ఎక్కువగా కూడా కలుపుకోవచ్చు. ఈ పానీయంలో క్యాలరీలు అసలే ఉండవు. కాబట్టి కూల్డ్రింక్ బదులు దీన్ని తీసుకోవచ్చు. దీనివల్ల బరువు తగ్గడంతో పాటు శరీరంలోని విషతుల్యాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. అలాగే శరీరంలోని జీవక్రియల్ని వేగవంతం చేయడంలోనూ ఈ నీళ్లు కీలకపాత్ర పోషిస్తాయి.

### కలబందతో..

కప్పు నీటిలో, రెండు చెంచాల చొప్పున నిమ్మరసం, కలబంద గుజ్జు తీసుకుని మిశ్రమంలా తయారుచేసుకోవాలి. మరింత బాగా కలవాలంటే మిక్సీ కూడా పట్టుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల అలసట వెంటనే దూరమవడంతో పాటు జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది.

### చెరకుతో..

రెండు లీటర్ల నీటిలో.. అనాస, చెరకు ముక్కల్ని వేసి రెండు గంటల పాటు ఫ్రిజ్లో ఉంచాలి. ఆ తర్వాత వడకట్టుకొని తాగితే మంచి ఫలితం ఉంటుంది. చెరకు వేయడం వల్ల ఈ పానీయం రుచిగా ఉండడంతో పాటు.. శరీరంలోని విషతుల్యాలను కూడా సులభంగా బయటికి పంపిస్తుంది. ముఖ్యంగా అనాస ముక్కలు శరీరంలోని ఫ్రీరాడికల్స్ని తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. చెరకు అలసటను దూరం చేసి తక్షణ శక్తిని అందిస్తుంది.

### కొవ్వు కరగడానికి..

శరీరంలో నీటి నిల్వను పెంచి తద్వారా అనవసర కొవ్వుల్ని కరిగించడంలో యాపిల్ సైడర్ వెనిగర్తో తయారుచేసిన పానీయం కూడా బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం గ్లాసు నీటిలో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్ వేసి బాగా కలిపి తీసుకోవాలి. చల్లగా కావాలనుకునే వారు అందులో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసుకోవచ్చు. ఈ మిశ్రమం అజీర్తి సమస్యను దూరం చేసి తద్వారా బరువును అదుపులో ఉంచుతుంది.

# గోళ్లపై అడ్డగీతలు ప్రమాదమా?



అనారోగ్యాల్ని ఆరంభంలోనే గుర్తించి, వాటి నిర్మూలనకు ప్రయత్నించే వీలుంటే బాగుణ్ణు అని చాలామంది అనుకుంటారు. ఇందుకు మన చేతి, కాలి గోళ్లను గమనిస్తే చాలు... అవి ముందుగానే తెలియజేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.అనారోగ్యాల్ని ఆరంభంలోనే గుర్తించి, వాటి నిర్మూలనకు ప్రయత్నించే వీలుంటే బాగుణ్ణు అని చాలామంది అనుకుంటారు. ఇందుకు మన చేతి, కాలి గోళ్లను గమనిస్తే చాలు... అవి ముందుగానే తెలియజేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. గోళ్లకి ఫంగల్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇవి పసుపు రంగులోకి మారుతాయట. ఇన్ఫెక్షన్లేమీ లేకుండా పసుపు రంగులోనే ఉంటే... కొన్నిసార్లు ఇది డయాబెటిస్, ఊపిరితిత్తుల సమస్యలకు సంకేతం అయ్యుండొచ్చట. కాబట్టి, ఎక్కువరోజులు ఇలానే ఉంటే సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకుంటే మేలంటున్నారు నిపుణులు. ఒక్కోసారి గోళ్లపైన తెల్లని గీతలూ మచ్చలూ కనిపిస్తుంటాయి కదా... శరీరంలో జింక్ లేదా కాల్షియం లోపం ఉంటే అవి వస్తాయట. సంబంధిత ఆహారాన్ని మన డైట్లో భాగం చేసుకుంటే దీన్నుంచి ఉపశమనం పొందొచ్చు. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉన్నా, రక్తప్రసరణ సమస్యలున్నా గోళ్లు నీలం రంగులోకి మారిపోతుంటాయట.

కొన్నిసార్లు చిన్నపని చేసినా గోళ్లు విరిగిపోతుంటాయి. పోషకాహారలోపం దీనికి కారణం కావొచ్చు. ముఖ్యంగా బయోటిన్, ఇనుము తక్కువగా ఉన్నప్పుడు ఇలా జరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు, థైరాయిడ్, తేమ లేకపోవడమూ ఇందుకు కారణం కావొచ్చు. ఇందుకు పోషకాలన్నీ సమపాళ్లలో అందే ఆహారాన్ని తీసుకుంటే సరి. గోళ్లపై నిలువు గీతలు సాధారణం. కానీ అడ్డగీతలు ఉంటే అవి... వృద్ధాప్య ఛాయలు రాబోతున్నాయి అనడానికి సంకేతం. ఒత్తిడీ, ఆందోళనా ఎక్కువైనా ఇవి కనిపిస్తాయి. రోజువారీ వ్యాయామాలు, ధ్యానం లాంటివి చేస్తే... ఆదిలోనే వీటికి అడ్డుకట్ట వేయొచ్చు. గోళ్లు వంకరగా మారి...

చివర ఉబ్బినట్లు కనిపిస్తే ఇవి ఊపిరితిత్తులు, లేదా గుండె సంబంధిత సమస్యలకు సంకేతం కావొచ్చట.ఈ సమస్యలను ఆరంభంలోనే గుర్తిస్తే... జాగ్రత్తలతో బయట పడవచ్చు. కానీ దీర్ఘకాలం కొనసాగినా, వీటివల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నా... వైద్యులను తప్పనిసరిగా కలవాలి.

# అలసట... అందుకేనా?

**వేడిఆవిర్లు, నిద్రలేమి, కుంగుబాటు... ప్రిమెనోపాజ్లో కనిపించే లక్షణాల్లో ఇవి కొన్ని. అయితే, చాలామంది మహిళలు అలసటను కూడా ఈ లక్షణాల్లో భాగంగానే పరిగణిస్తారు. కానీ, అన్నిసార్లూ ఆ అలసటను అశ్రద్ధ చేయొద్దంటున్నారు పరిశోధకులు.**



వేడిఆవిర్లు, నిద్రలేమి, కుంగుబాటు... ప్రి మెనోపాజ్లో కనిపించే లక్షణాల్లో ఇవికొన్ని. అయితే, చాలామంది మహిళలు అలసటను కూడా ఈ లక్షణాల్లో భాగంగానే పరిగణిస్తారు. కానీ, అన్నిసార్లూ ఆ అలసటను అశ్రద్ధ చేయొద్దంటున్నారు పరిశోధకులు. మధ్యవయసు వారిలో 24రెట్లు అధికంగా ఈ అలసట ఉంటుందట. దీర్ఘకాలం సాగే పీరియడ్స్ లేదా నెలసరిలో అధిక రక్తస్రావం కూడా ఈ అలసటకు కారణం కావొచ్చని 'నార్త్ అమెరికన్ మెనోపాజ్ సొసైటీ' తాజా పరిశోధనలు చెబుతున్నాయి. ఈ అబ్నార్మల్ యుటెరైన్ బ్లీడింగ్ (ఏయూబీ) చాలామంది ప్రి మెనోపాజ్ దశలోని మహిళల్లో కనిపిస్తూ ఉంటుంది. ది స్టడీ ఆఫ్ విమెన్స్ హెల్త్ అక్రాస్ ది నేషన్ (స్వాన్) ప్రకారం కూడా ఈ ఏయూబీతో బాధపడుతోన్న మహిళల శాతం ఎక్కువగానే ఉందట. కాబట్టి, ఇటువంటి బ్లీడింగ్ సమస్యలను మెనోపాజ్లోని మహిళలు అశ్రద్ధ చేయొద్దంటున్నారు నిపుణులు. తగిన సమయంలో గుర్తించి, చికిత్స చేయించుకోవాలనీ సూచిస్తున్నారు.

# ఆ పోషకాలతో బీపీ ముప్పు ఉండదా?

**గర్భిణులకి పోషకాహారం తప్పనిసరి అని తెలిసిందే. అయితే అందులో అత్యవసర విటమిన్లు, ఖనిజాలు ఎంత ఎక్కువుంటే అంత మంచిదట. ముఖ్యంగా బి12తోపాటు కాపర్, మాంగనీస్ వంటివి ఎక్కువగా తీసుకుంటే మధ్యవయసులో బీపీ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పేర్కొంటోంది. ఈ విషయమై ప్రముఖ పోషక నిపుణురాలైన లతాశశి ఏమంటున్నారంటే..**



గర్భంతో ఉన్నప్పుడే కాదు, ఆరోగ్యంగా ఉండేందుకూ మాంగనీస్, సెలీనియం, మెగ్నీషియం, కాపర్లు అందరికీ అవసరమే. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడేటివ్ గుణాలున్న ఈ మూలకాలు హృద్రోగ సమస్యల్ని అడ్డుకుంటాయి.

### తాజా పరిశోధనలో...

గర్భం దాల్చాక తీసుకునే పోషకాలు తరవాత ఎలాంటి ప్రభావం చూపిస్తున్నాయో తెలుసుకునేందుకు... రెండు దశాబ్దాల క్రితం కొందరు గర్భిణుల్ని ఎంపికచేశారు. వాళ్ల రక్తంలో ముఖ్యమైన ఖనిజాలు, లోహాల శాతాన్ని లెక్కించారు. అప్పటి నుంచీ వాళ్ల ఆరోగ్యాన్ని పరిశీలిస్తూ వచ్చారు. 51 ఏళ్లకు చేరుకున్నాక వాళ్ల ఆరోగ్యాన్ని విశ్లేషించారు. అందులో గర్భిణులుగా ఉన్నప్పుడు కాపర్, మాంగనీస్ల శాతం రెట్టింపు ఉన్నవాళ్లలో మధ్యవయసు నాటికి బీపీ ప్రమాదం 25 శాతం తక్కువగా కనిపించిందట. బి12 ఎక్కువగా ఉంటే లో బీపీ ఉన్నట్లు గుర్తించారు. అయితే 95 శాతం మందిలో బి12 తగుపాళ్లలోనే ఉందట. మొత్తమ్మీద రాగి, మాంగనీస్, సెలీనియం, జింక్ మిశ్రమ స్థాయులు ఎంత ఎక్కువగా ఉంటే ఆ తరవాతి కాలంలో బీపీ సమస్యలు అంత తక్కువగా ఉన్నట్లు వాళ్లు తేల్చారు. కాబట్టి గర్భం దాల్చాక కాపర్, మాంగనీస్... వంటివి ఒకింత ఎక్కువ స్థాయిలో తీసుకుంటే మంచిదేనని చెబుతున్నారు.

### ఆయా పోషకాలకోసం ఎలాంటి ఆహారం తీసుకోవాలి?

ఆకుకూరలు, బాదం, జీడిపప్పు, పిస్తా... వంటి వాటితోపాటు గుమ్మడి, పుచ్చ వంటి గింజల్లో కాపర్ ఎక్కువగా లభిస్తుంది. సెనగలు, పాలకూర, హేజల్నట్స్, బ్రౌన్రైస్, పైనాపిల్, ముడిగోధుమలు మాంగనీస్కు మంచి వనరులు. చేప, చికెన్, గుడ్డు, పాల ఉత్పత్తుల్లో బి12 పుష్కలం. అయితే నిర్ణీత పోషకాహార సిఫార్సుల మేరకు గర్భిణులకైనా పెద్దవాళ్లకైనా రోజువారీ ఆహారంలో 1.7మి.గ్రా కాపర్, 4 మి.గ్రా మాంగనీస్, 2.45మై.గ్రా బి12 మాత్రమే అవసరం. కాబట్టి ఏదీ అతి కాకూడదు.

### గర్భిణులకి ఏయే పోషకాలు అవసరం...

ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం, విటమిన్డి, కోలీన్, ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు, బి, సి విటమిన్లు, ప్రొటీన్... ఇలా అన్నీ అందేలా సమతులాహారం తీసుకోవాలి. ఇందుకోసం పండ్లు, కూరగాయలు, ముడిధాన్యాలు, పాల ఉత్పత్తులు, గింజలు, నట్స్, లీన్ ప్రోటీన్... వంటివన్నీ సమపాళ్లలో తీసుకుంటే మేలు.

# మండే ఎండల్లో.. పాపాయి జాగ్రత్త..!

**మండే ఎండలకు పెద్దవాళ్లే తట్టుకోలేకపోతుంటారు. ఇక పసిపిల్లల సంగతి చెప్పనవసరం లేదు. ఎండ వేడికి, వడగాలులకు చిన్న పిల్లలు తాళలేరు. పైగా ఈ కాలంలో వీటితో పాటు వడదెబ్బ, చెమటకాయలు, విరేచనాలు, వాంతులు.. ఇలా రకరకాల ఆరోగ్య సమస్యలు కూడా చిన్నారుల్ని వేధిస్తుంటాయి.**

మండే ఎండలకు పెద్దవాళ్లే తట్టుకోలేకపోతుంటారు. ఇక పసిపిల్లల సంగతి చెప్పనవసరం లేదు. ఎండ వేడికి, వడగాలులకు చిన్న పిల్లలు తాళలేరు. పైగా ఈ కాలంలో వీటితో పాటు వడదెబ్బ, చెమటకాయలు, విరేచనాలు, వాంతులు.. ఇలా రకరకాల ఆరోగ్య సమస్యలు కూడా చిన్నారుల్ని వేధిస్తుంటాయి. వీటన్నింటి నుంచి పసిపిల్లల్ని సంరక్షించడం తల్లులకు కత్తి మీద సాము వంటిదే. అయితే ఎండాకాలంలో ఎదురయ్యే ఈ వేడి తీవ్రత నుంచి బుజ్జాయిల్ని కాపాడుకోవడానికి కొన్ని మార్గాలున్నాయి. మరి అవేంటో తెలుసుకుందాం రండి...

### చెమట నుంచి..

ఈ కాలంలో వేధించే ఆరోగ్య సమస్యల్లో అతి ప్రధానమైంది చెమట. దీనివల్ల పిల్లల్లో చెమటకాయలు, దద్దుర్లు.. వంటి చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మెడ, చంకల కింది భాగంలో చెమట పేరుకుపోవడం వల్ల ఆ ప్రాంతాల్లో ఈ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి స్నానం చేయించే క్రమంలో ఆయా భాగాల్లో మరింత శుభ్రంగా కడగడం ముఖ్యం. ఆ తర్వాత మెత్తని కాటన్ వస్త్రంతో పొడిగా తుడవడం మర్చిపోకూడదు. లేదంటే ఆ భాగాల్లో తడి అలాగే ఉండిపోయి, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లకు దారి తీయచ్చు.

### ఈ నూనెలు..

వేసవి కాలంలో పిల్లలకు రోజూ ఉదయం, సాయంత్రం.. రెండుసార్లు స్నానం చేయించడం తప్పనిసరి. అలాగే స్నానానికి ఉపయోగించే గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కల వేప నూనె లేదా నీలగిరి తైలం.. వేయడం మంచిది. ఈ సహజసిద్ధమైన నూనెలు పాపాయి చర్మంపై ఉండే క్రిములను నాశనం చేయడంతో పాటు చర్మానికి ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి.

### వదులుగా..


బుజ్జాయిలకు ఎండాకాలంలో వదులుగా ఉండే మెత్తని కాటన్ దుస్తులు వేయడం మంచిది. ఎందుకంటే ఇవి చర్మం నుంచి వెలువడే చెమటను సులభంగా పీల్చుకోవడంతో పాటు చర్మానికి గాలి తగిలేలా చేస్తాయి. తద్వారా చెమటకాయలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే పాపాయిని బయటికి తీసుకెళ్లినప్పుడు తలకి టోపీ, చేతులు, కాళ్లు కవరయ్యేలా ఉండే పొడవాటి కాటన్ దుస్తుల్ని వేయడం తప్పనిసరి.

### నిర్ణీత సమయాల్లో..

వేసవిలో ఎన్ని నీళ్లు తాగినా దాహమేస్తుంటుంది. పిల్లలకు కూడా అంతే. ఆర్నెళ్ల లోపు వయసున్న పిల్లలు తల్లి పాలపై ఆధారపడతారు కాబట్టి ప్రత్యేకంగా నీళ్లు తాగించాల్సిన పనిలేదు. అయితే పిల్లలకు సరిపడినన్ని పాలు పట్టడం మాత్రం మర్చిపోవద్దు. నిర్ణీత సమయానికి అనుగుణంగా పాపాయికి పాలివ్వాలి.

### చల్లటి ప్రదేశంలో..

పిల్లల్ని ఉంచే ప్రదేశం మరీ వేడిగా కాకుండా.. మరీ చల్లగా కాకుండా ఉండేలా చూసుకోవడం మంచిది. ఎందుకంటే ఈ రెండిట్లో దేనికీ పిల్లలు తట్టుకోలేరు. కాబట్టి ఇంట్లోని వేడి గాలి బయటికి పోయేలా సాయంత్రం పూట కాసేపు కిటికీలు, తలుపులు తెరచి ఉంచడం మంచిది.



# మెరిపించే డిటాక్సు



**సందర్భమేదైనా అందంగా కనిపించాలనుకుంటారు అమ్మాయిలు. అందుకని ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ఒత్తిడి, వాతావరణ మార్పులు సహజ మెరుపును కోల్పోయేలా చేస్తుంటాయి. అది తిరిగి పొందాలంటే...ఒక్కోటి చొప్పున యాపిల్, నిమ్మకాయలను చిన్న ముక్కలుగా కోయాలి. వీటిని రెండు లీటర్ల నీటిలో వేసి, కొన్ని పుదీనా ఆకులు, స్పూను దాల్చినచెక్క పొడినీ కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. ఈ నీటిని రోజూ తీసుకుంటే సరి. నిమ్మకాయ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిస్తే యాపిల్లోని ఫైబర్ మలినాలను తొలగించడానికి సాయపడుతుంది. ఇది ఇన్ఫ్లమేషన్నీ తగ్గించగలదు. చిన్న అల్లం ముక్కని కచ్చాపచ్చాగా దంచాలి. ఆపై దీన్ని, పావు స్పూను పసుపును గ్లాసు నీటిలో వేసి కాసేపు మరిగించాలి.**

గోరువెచ్చగా అయ్యాక తాగండి. జింజరాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే దీన్ని ఉదయాన్నే తీసుకోండి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ల బారినుంచి కాపాడతాయి.గ్లాసు నీటిలో చిన్న కలబంద ముక్క వేసి మరిగించాలి. ఆపై గోరువెచ్చగా అయ్యాక తాగాలి. అవసరమైతే తేనెని కలుపుకోవచ్చు. దీనిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బి12 రోగనిరోధకతను పెంచుతుంది. ఇ, సి, బి విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, ఫోలిక్ యాసిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తినీ తద్వారా చర్మంలో సాగే గుణాన్నీ పెంచుతాయి.

## ఎపిలో ఓట్ చోరీ గురించి రాహుల్ మాట్లాడరేం

### రేవంత్ ద్వారా చంద్రబాబుతో టచ్‌లో ఉన్న రాహుల్
### చంద్రబాబుకు కాంగ్రెస్‌తో అంతర్గత ఒప్పందం
### వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

అమరావతి,ఆగస్ట్13(సాక్ష్యం): ఓట్ చోరీ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూటి ప్రశ్నను సంధించారు. దేశంలో అత్యధికంగా ఓట్ల గోల్‌మాల్ జరిగింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనేనని.. అలాంటిది రాహుల్ గాంధీ ఏపీ గురించి ఎక్కడా ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు.బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పులివెందుల, ఒంటిమిట్ట అక్రమ ఎన్నికలపై వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంలో ఓట్ల దొంగతనం వ్యవహారంపై ఇండియా కూటమికు మద్దతు గురించి జగన్‌కు మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన స్పందిస్తూ.. గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగకముందు.. జరిగిన తర్వాత ఉన్న ప్రకటించిన ఓట్లకు.. లెక్కించిన ఓట్ల సంఖ్యకు సమారు 12.5శాతం వ్యత్యాసం ఉంది. ఆ మొత్తం 48లక్షల ఓట్లు-. అంటే దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో అత్యధికంగా ఓట్ల చోరీ జరిగింది. మరి ఓట్ల చోరీ గురించి అవకతవకలు జరిగాయని అంటున్న రాహుల్ గాంధీ.. దీని గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. ఎందుకంటే.. రేవంత్ ద్వారా చంద్రబాబు కాంగ్రెస్ అధిష్టానంతో టచ్‌లో ఉన్నారు. చంద్రబాబుతో రాహుల్ గాంధీ హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారు. అందుకే చంద్రబాబు గురించి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాకూర్ ఒక్క కామెంట్ కూడా ఎందుకు చేయరు?. ఏపీలో ఎన్నో స్కాంలు జరుగుతున్నాయి. వాటిని కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించదని వైఎస్ జగన్ అన్నారు. ఓట్ల గోల్‌మాల్‌పై మేం గతంలో కోర్టుకు వెళ్లాం. ప్రత్యేకించి ఒంగోలు ఓటింగ్ విషయంలో న్యాయ పోరాటం చేశాం అనే సంగతిని జగన్ గుర్తుచేశారు. అలాగే.. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 2013 నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, నాలుగోసారి అదే స్థానం నుంచి పోటీ- చేసి ఓడిపోయారని, ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు? అని రాహుల్ గాంధీని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
### కృష్ణా నది, బుడమేరుకు వరద ఉధృతి
### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

విజయవాడ,ఆగస్ట్13(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు- ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి- విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## భారీ వర్షాలతో కలెక్టర్ అప్రమత్తం

### విజయవాడలో పలు ప్రాంతాల్లో పర్యటన

విజయవాడ,ఆగస్ట్13(సాక్ష్యం): ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు- పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర తో కలిసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు- చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు- చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు- చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు- పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు- ముందు జాగ్రత్తగా లోతట్టు- ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ- ఎ÷-లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్షలకు వ్యక్తి దారుణ హత్య

నెల్లూరు,ఆగస్ట్13(సాక్ష్యం): నగరంలో పాత కక్షలు ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. నెల్లూరు అలంకార్ సెంటర్‌లో కొందరు వ్యక్తులు ఓ యువకుడిని దారుణంగా హత్య చేశారు. లైక్ అనే యువకుడిపై దుండుగులు కత్తితో దాడి చేయడంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. నూర్ అనే యువకుడికి లైక్‌కి పాత కక్షలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలోనే హత్య జరిగిన ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. ఒకప్పుడు వీరిద్దరు స్నేహితులుగా ఉన్నట్లు- తెలుస్తోంది. కానీ, కొద్ది రోజుల క్రితమే మనస్పర్ధలు వచ్చి విడిపోయారని సమాచారం. ఈ నేపథ్యంలో హత్య జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

**శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం**
**పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా**
**వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ**
**ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు**
**చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు**
**రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా**
**మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు**

అమరావతి,ఆగస్ట్13(సాక్ష్యం): ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్భలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగ్ వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుంటాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా



ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికల్లో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారని విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు..
ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# ప్రజలకు భయం పోయి..జగన్‌కు పట్టుకుంది

**పులివెందులలో ప్రజాస్వామ్యం నిలిచింది**
**దొంగ ఓట్ల జమానా జగన్ హయాంలోనే ప్రారంభం**
**అందుకు అనంత జిల్లాలయే నిదర్శనం**
**మీడియా సమావేశంలో పయ్యావుల కేశవ**

అమరావతి,ఆగస్ట్13(సాక్ష్యం): పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో



కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు. దొంగఓట్ల గురించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ , మాణిక్యం ఠాగూర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ దొంగఓట్ల వ్యవహారాన్ని ఉరవకొండ నుంచి మొదలుపెట్టిందని గుర్తు చేశారు. తాము ప్రజల్ని నమ్ముకున్నామని, దొంగఓట్లను నమ్ముకోలేదని స్పష్టం చేశారు.ఈ దొంగఓట్ల విషయంలో వైసీపీ వారే.. హాట్ లైన్ ద్వారా రాహుల్ గాంధీకి చెప్పి నేర్పించినట్టు ఉందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏలో బలమైన, నమ్మకమైన భాగస్వామ్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకప్పుడు తమ పార్టీ మెంబరే అని తెలిపారు. మీకు కేసీఆర్ మధ్య సంబంధ బాంధవ్యాలు ఏమైపోయాయని, గిఫ్టులు రిటర్న్ గిఫ్టులు ఏమైపోయాయని విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. రేపు వచ్చే పులివెందుల ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పలీడర్ అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు- చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శచడం పక్కన పెట్టి వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల బరిలో నిలిచేందుకు అర్హులుగా ఉంటారో లేదో చూసుకోవాలని పయ్యావుల హితవుపలికారు.

## 15న స్త్రీశక్తి పథకానికి సిఎం శ్రీకారం

### విజయవాడ బస్ టెర్మినల్‌లో ప్రారంభం
### ఏర్పాట్లను పరిశీలించి జాయింట్ కలెక్టర్

విజయవాడ,ఆగస్ట్13(సాక్ష్యం): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామనే హామీ మేరకు కూటమి ప్రభుత్వం 2025 ఆగస్టు 15 న స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఆగస్టు 15 శుక్రవారం సాయంత్రం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సిటీ టెర్మినల్ లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ఎస్. ఇలక్కియ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన సమీక్షలో గౌరవ ముఖ్యమంత్రి ప్రాంగణానికి వచ్చే ఏరియాలో ఏవిధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటు-న్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన పోలీసు బందోబస్తు చర్యలను ఉన్నతాధికారులతో చర్చించారు. వేలమంది పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ లోని సిటీ-టెర్మినల్ కు వస్తారని వారికి కావలసిన త్రాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు- చేయాలన్నారు. సాధారణ ప్రజలకు ఏవిధమైన అడ్డంకులు కలగకూడదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నగరంలో ట్రాఫిక్ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, బస్సులకు ఏవిధమైన అంతరాయం కలగకుండా సజావుగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయ్యే వరకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న దానికి తగ్గ ఏర్పాట్లు- చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా పబ్లిక్ గ్యాలరీ తదితరమైన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. గౌరవ ముఖ్యమంత్రి వచ్చే ప్రదేశం, వెళ్లే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పరిశీలించారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్లూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్.వై. దానం, ఆర్టీసీ ఈడీ జీ. విజయ రత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ- నాన్ క్యాడర్ ఎస్పీ టి. శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి. పవన్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు

## అరాచకం నుంచి బయటపడుతున్న పులివెందుల

### ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి
### మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్13(సాక్ష్యం): పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి



ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

## పులివెందుల, ఒంటిమిట్టలో వైకాపా అరాచకాలు

### జగన్, వైకాపా నేతలపై చర్యలు తీసుకోండి
### ఎన్నికల సంఘానికి టిడిపి నేతల ఫిర్యాదు

విజయవాడ,ఆగస్ట్13(సాక్ష్యం): పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు బుధవారం కలిశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ-ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు.తల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు- ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీ-డీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు- చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు.
ఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపీటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీ-సీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-గా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. వైసీపీ గుర్తింపుని ఎన్నికల సంఘం శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఎన్నికల్లో పోటీ- చేయకుండా జగన్, ఆయన పార్టీని బహిష్కరించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు.

## కల్వర్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



**వెంకటాపురం ఆగస్టు 13 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్లో కానాజిగూడ ప్రధాన రహదారిలో రూ: 1.5 కోట్లతో నిర్మిస్తున్న కల్వర్టు పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల అనుసారము వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఏ ఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు లతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యతను పాటించాలని, పనులను తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరేష్, ప్రభాకర్, మోసిన్, శ్రీనివాస్, శంకర్, జనార్ధన్, జెడి నర్సింగ్, జమేధర్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ నాయకుని కుమారుని
## వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**మల్కాజ్గిరి ఆగస్టు 13 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భాగ్యానంద్ రావు కుమారుడు శివశంకర్ రావు %-% నాగప్రీతి దంపతుల వివాహ మహోత్సవం మణీషా గార్డెన్స్, మౌలాలి లో ఘనంగా జరిగింది. వివాహ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఆగష్టు 13(సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రథసారధి రంగు హరికృష్ణ-రమ ల వివాహం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు కుటుంబ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే నర్సంపేట ప్రాంతం నుండి కాంగ్రెస్ శ్రేణులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ , టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మాజీ సర్పంచ్ ఎర్రల బాబు ,ఇంగోలి రాజేశ్వర్రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిళ్ల నరేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

– విశేష కృషి అదనపు కలెక్టర్

– మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 13 ఆగస్టు** నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను పెద్ద ఎత్తున నిర్వహణ. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ ను అదనపు కలెక్టర్ నగేష్ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి గా ప్రతి ఒక్కరూ అవ్వాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పోరాడాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనారిటీ జామల నాయక్ , సిడిపిఓ హేమ భార్గవి, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డెయిరీ ఫామ్షెడ్డు
## తగలబడి రెండు బర్రెలు దుడ్డెలు మృత్యువాత



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని బొజ్జ తాండలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తాండాకు చెందిన బానోతు లక్ష్మణ్ అనే రైతు ఊరి బయట డెయిరీ ఫామ్ షెడ్డు వేసుకొని ఉపాధి పొందుతున్నాడు. బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు షెడ్డుకు మంటలు అంటుకొని రెండు బర్రెలు, ఐదు దుడ్డెలు మంటలకు కాలి మృతి చెందాయి. షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయని, లేదా పక్కనే గడ్డివాముకు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మూడు లక్షల పదివేలు పెట్టి రెండు బర్రెలను కొనడం జరిగిందని బాధితులు వాపోయాడు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందనిప్రభుత్వంఅధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు లక్ష్మణ్ కోరాడు. సంఘటన స్థలానికి మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి ఆదేశాల మేరకు ఆర్ ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము అని అన్నారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధిచేసిన బీజేపీ నాయకులు



**నర్సంపేట ఆగష్టు13 (సాక్ష్యం న్యూస్ ) :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వార్ మెమోరియల్ పరిశుభ్రత డ్రైవ్ లో భాగంగా నర్సంపేట పట్టణంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని బిజేపీ నాయకులు శుద్ధిచేశారు. ఈసందర్భంగా నర్సంపేటపట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ లు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు దేశం కోసం వారి ప్రాణాన్ని సైతం త్యాగం చేసినటువంటి గొప్ప మహనీయులు సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధి చేసే అదృష్టం మాకు దక్కిందని. గర్విస్తున్నాం అన్నారు. మోడీ పిలుపునిచ్చినట్టుగా హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరేయాలన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్క పౌరునికి దేశ భక్తి, గౌరవం ఉండాలి అని దేశం పట్ల అంకిత భావంతో ఉండాలని ప్రతి భారతీయునికి తను సగర్వంగా జాతీయ జెండాను తమ ఇంటి పై ఆవిష్కరణ చేసే వెసులుబాటు చట్టాన్ని ప్రవేశ పెట్టిన అవకాశం కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ దక్కిందన్నారు. దేశాన్ని విచిన్నం చేసే శక్తుల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కోయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ లను యువత అదర్శంగా తీసుకోవాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,జూలూరి మనీష్ గౌడ్, సుంకరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు, రూరల్ ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్,సీనియర్ నాయకులు, గాదగోని అనిల్,పొనుగోటి రవీంద్ర చారి, ముత్యల శ్రీనివాస్, వినోద్, యువమోర్చ జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, పట్టణ యువమోర్చ అధ్యక్షులు తప్పేట్ల సతీష్, గోలి యుగంధర్, వెంకటేశ్వర్లు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సాంకేతిక
## కళాశాలను తనిఖీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 13:**నందిపేట్ ప్రభుత్వ సాంకేతిక కళాశాలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపకుల హాజరు పట్టికను, అక్కడ ఉన్న వసతులను, విద్యార్థులకు అందిస్తున్న బోధన పట్ల అధ్యాపకుల నుండి అడిగి తెలుసు కున్నారు. వర్షాలు కురిస్తే భవనానికి ఇబ్బందా అని అడగడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, కళాశాల చుట్టూ పరిశుభ్రత పాటించాలని,ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పటేల్ రాజు, నాగ సురేష్, పెయింటర్ రాజు, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

### టిఎల్ఎంను ఉపయోగించి
## విద్యార్థులకు విద్యాబోధన చేయాలి

మండల విద్యాధికారి బుచ్చ నాయక్





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముకుల ఉన్నత పాఠశాల లో మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు విద్యార్థులకు సులభంగా విద్య అర్థం కావడానికి మరియు పిల్లలు ఆసక్తిగా నేర్చుకోవడానికి ఈ టి ఎల్ ఎం ఉపయోగపడుతుంద ని ఎంఈఓ బుచ్చా నాయక్ అన్నారు. ఈ టి ఎల్ ఎం ను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు గా వేణుగోపాల్, సురేందర్, సునంద ఇందుమతి,మరియు వారి టీం సభ్యులు పాల్గొన్నారు ఈ మేళలో పాల్గొన్న పాఠశాలల నుంచి 10 ఉత్తమమైన టి.ఎల్.ఎమ్ ను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలి

– అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 13 (సాక్ష్యం న్యూస్)** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అన్నారు, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని. ప్రతిజ్ఞ చేయుచున్నానని, అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది రాజు, కొప్పు ప్రసాద్, కలెక్టరేట్ లోని అన్ని సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

### జయశంకర్ భూపాలపల్లిలో కేంద్రీయ విద్యాలయం,
## జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

– కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్‌కు వరంగల్ ఎంపీ డా కడియం కావ్య వినతి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఆగష్టు13(సాక్ష్యం న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయంతో పాటు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ని కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కోరారు. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. కేంద్రీయ విద్యాలయం వస్తే స్థానిక పిల్లలకు మంచి విద్య అందుతుందని తెలిపారు. ఉద్యోగుల బదిలీల కారణంగా చదువులో అంతరాయం లేకుండా ఉ ంటుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లిలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడి ఉ ందని, జిల్లాలో ఇప్పటివరకు నవోదయ పాఠశాల లేకపోవడంతో ప్రతిభావంతులైన పిల్లలు మంచి రెసిడెన్షియల్ విద్యకు దూరమవుతున్నారని ఎంపీ డా. కడియం కావ్య విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ గారికి వివరించారు. జిల్లాలో నవోదయ పాఠశాల వస్తే గ్రామీణ పిల్లలకు మంచి అవకాశాలు లభిస్తాయని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన స్థలం సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని ఎంపి విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించి విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

## కాకతీయుల పురావస్తు శాఖ ప్రభుత్వ భూములను కాపాడాలి

– ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ ఆగష్టు13(సాక్ష్యం న్యూస్ ) :** కాకతీయుల కాలం కోట పురావస్తు ప్రభుత్వ భూములను రక్షించి పేదల స్వాధీనంలో ఉన్న స్థలాలను రెగ్యులరైజ్ చేసి వివిధ రకాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి క్రయవిక్రయాలకు పాల్పడుతున్న రియాల్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి పేదలకు రక్షణ కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి బృందం గీసుకొండ మండలం మొగిలిచర్ల శివారు పోగుల ఆగయ్య నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను అందులో నివసిస్తున్న పేదల నివాసాలను అక్రమంగా కూల్చివేసిన ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పేదలు నిలువ నీడ కోసం వివిధ రకాల ప్రభుత్వ భూములను గుర్తించి గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకుంటే వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అట్టి ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించడం అన్యాయం ఆందోళనకరమన్నారు. అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే ఇంటి పట్టాలు కరెంటు రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాల్సింది పోయి దుర్మార్గంగా ఇండ్లనే కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పురావస్తు శాఖకు సంబంధించిన అలనాటి కాకతీయుల కోట భూములను సరైన విధంగా హద్దులు ఏర్పాటు చేసి రక్షించకపోవడం వల్ల కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదేచ్ఛగా ఆక్రమించి క్రయవిక్రయాలకు పాల్పడు తున్నారని మరోవైపు దశాబ్దానికి పైగా పేదల స్వాధీనంలో ఉండి ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న దౌర్జన్యంగా అట్టి ఇండ్లను కూల్చివేసి కబ్జా చేయాలనుకోవడం దారుణం అన్నారు. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కేసులు పెట్టిన ఇంతవరకు నమోదు చేయకపోవడం అరెస్ట్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే పేదల ఇండ్లను కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పేదలకు వారి ఇండ్లకు రక్షణ కల్పించి ప్రభుత్వ భూముల రక్షణకు తగిన విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే పేదలను సమీకరించి భూ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణిపాక రేణుక సదానందం ఆకుల పెల్లి చంద్రమౌళి గణిపాక అరుణ్ మిట్టపల్లి మరియా కుమారస్వామి రాజేశ్వరి శ్రీకాంత్ రవి స్వప్న వనమ్మ వినోద తదితరులు పాల్గొన్నారు.

## పట్టా హక్కు కలిగి ఉన్న వారందిరికి
# తిరిగి పాసుబుక్‌లను ఇప్పించడం జరిగింది



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్ట్ 13(సాక్ష్యం)** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శివారులో గల సర్వే నెం. 148 ప్రభుత్వ భూమి నందు గత 20 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ పాసుబుక్ కలిగి ఉండి, కొన్ని సంవత్సరాల క్రితం %బా=ఖా% సమయంలో అట్టి సర్వే నెంబర్ లోని భూమి మొత్తం 900 ఎకరాలు ఫారెస్ట్ భూమి అని తప్పుగా నమోదు జరిగి వారి పాసుబుక్ లను %భూా=ా దీ% యందు ఉంచడం జరిగింది. తదుపరి అట్టి పట్టాదారులందరు సబ్-కలెక్టర్, మిర్యాలగూడ ను కలిసి వారి సమస్యను తెలియజేయగా సబ్-కలెక్టర్, అమిత్ నారాయణ దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామం శివారులోని సర్వే నెం. 148 నందు సర్వే చేయించి ఫారెస్ట్ భూమి హద్దులు గుర్తించి మిగిలిన ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి, మిగితా భూమిలో ఖబ్జా మరియు పట్టా హక్కు కలిగి ఉన్న వారందిరికి తిరిగి పాస్బుక్ లను ఇప్పించడం జరిగింది. ఇందుకు గాను భూమి హక్కు పొందిన వారందరూ ఈరోజు సబ్-కలెక్టర్ కార్యాలయము నందు సబ్ -కలెక్టర్ ను వారు కలిసి సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా వారందరు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సమస్య వల్లన తిరిగుతున్నామని, సబ్-కలెక్టర్ చొరవ వల్లనే వారి సమస్య పరిష్కారం జరిగి, తిరిగి వారు భూమి హక్కు పొందిన్నారని తెలియజేసినారు.

## నూతన వధూవరులను
# ఆశీర్వధించిన మాజీ ఎంయల్ఏ భాస్కర్ రావు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 13(సాక్ష్యం)** మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోలగాని సౌజన్య గారి వివాహా పట్టణంలోని నూకల వెంకటరెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు బంధుమిత్రుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.. అదేవిధంగా తడక మల్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటమ్మ కుమారుడి వివాహం వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది.. ఇట్టి వివాహ వేడుకలకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. వారి వెంట చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, అమరావతి సైదులు, పి సి కే ప్రసాద్, కప్పల శ్రీను, పులి జగదీష్, కాకునూరి సైదులు, మాలావత్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలగాని వెంకటేష్, పోలగాని శ్రీనివాస్ గారు %ఠ% కొత్తపల్లి వెంకటమ్మ గార్ల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## హర్ ఘర్ తిరంగాలో భాగంగా
# 40 లక్షల ఇళ్లపై జాతీయ జెండా రామచంద్ రావు





**సికింద్రాబాద్, ఆగస్టు 13 (సాక్ష్యం)** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాచారం డిల్లి పబ్లిక్ స్కూల్ పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, డిపిఎస్ చైర్మన్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు రాణి రుద్రమ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు గడచిన ఐదేళ్లుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, హర్ ఘర్ తిరంగాలో భాగంగా 40 లక్షల ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. విభజన సందర్భంగా చోటు చేసుకున్న విషాద ఘట్టాలను తెలియజేసేందుకు 14న విభజన దినంగా పరిగణిస్తామని, ఈ సందర్భంగా మౌన ర్యాలీలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోడిల్లీ బీజేపీ పార్టీ శ్రేణులు మల్లేల నర్సింగ్ రావు,పోతగాని గోపాల్ గౌడ్,రవి నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై
# అవగాహన పెంచుకోవాలి: సీఐ లతీఫ్



**తొగుట ఆగస్ట్ 13(సాక్ష్యం)** తోగుట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రాంపూర్ నందు కళాశాల విద్యార్థి, విద్యార్థినీలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్ధిపేట ఆదేశానుసారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలో భాగంగా డ్రగ్స్ మరియు గంజాయి అమ్మకం,కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తోగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అనేవి ప్రస్తుతం ప్రతి గ్రామ గ్రామానికి చేరి పోయినాయని తెలిపారు. గ్రామాలలో తల్లితంత్రులు ముసలి వారు కల్తీ కల్లు తాగటం వలన కలిగే నష్టాలు గురించి చెప్పటం జరిగిందని చెప్పారు. అపరిచితులు ఇచ్చే తినుబండారాలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదని తెలిపారు. ఏదైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేయాలని కోరారు. అత్యవసరమైన, ఆపద పరిస్థితిలో 112 కి కాల్ చేయాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ తోగుట రవికాంతరావు భవిష్యత్తులో మీరు చదువుకునే ప్రదేశాలలో,పని చేసే ప్రదేశాలలో ఎటువంటి డ్రగ్స్ మరియు ఎలాంటి దురలవాట్లకు లోనూ కాకూడదని తెలిపారు. సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులకు బోధించిన ఉపాధ్యాయులకు తమ ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు.రాంపూర్ గ్రామంలోని వివిధ కిరాణా దుకాణాలలో డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలు,గుట్కా వంటి నిషేధిత అమ్మకాలను తనిఖీ చేసి అమ్మకుండా వారిని హెచ్చరించి అమ్మితే చట్టరీత్య తగు చర్య తీసుకుంటామని తెలిపినారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ కళాశాల లెక్చరర్స్, ఏఎస్ఐ రాంరెడ్డి , హెడ్ కానిస్టేబుల్, అనిల్ కుమార్, మల్లేశం , మహిళా కానిస్టేబుల్ ఉమ, కానిస్టేబులు రాజిరెడ్డి, భరత్,యాదగిరి, సంతోష్, రమేశ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న ఓయూ స్నాతకోత్సవం




**సికింద్రాబాద్, ఆగస్టు 13 (సాక్ష్యం)....** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ నెల 19న జరగనున్న ఓయూ 84వ స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందించనున్నట్లు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తెలిపారు. ఈ మేరకు ఓయూ గెస్ట్ హౌజ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలక మండలి నిర్ణయాలను ప్రొఫెసర్ కుమార్ వివరించారు. అంతరిక్ష పరిశోధనలో దేశానికి తిరుగులేని ఆధిపత్యాన్ని అందిస్తున్న భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం.. ఇస్రో చైర్మన్ కు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్య అతిథిగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ 84వ ఓయూ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు.ప్రపంచానికి, దేశానికి ఆయా రంగాల్లో విశిష్ట సేవలందించిన అత్యంత ప్రతిష్టాత్మక వ్యక్తులకు ఓయూ గౌరవ డాక్టరేట్లు అందించి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, రవీంద్ర నాథ్ ఠాగూర్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సి.రాజగోపాలాచారి, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, యాసర్ ఆరాఫత్, డాక్టర్ వై. నాయుడమ్మ, డాక్టర్ మన్మోహన్ సింగ్, శంతను నారాయణ్, జస్టిస్ ఎన్.వి రమణ సహా 49 మంది ప్రముఖులను గౌరవ డాక్టరేట్లతో ఓయూ సత్కరించుకుందన్నారు. 50వ గౌరవ డాక్టరేట్ ను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కు ఇవ్వాలని వర్శిటీ పాలకమండలి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ స్నాతకోత్సవానికి అనేక ప్రత్యేకతలున్నాయని చెప్పారు. రికార్డు స్థాయిలో పరిశోధకులు తమ పీహెచ్డీ పట్టాలను అందుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. 2022%-%2023, 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బంగారు పతకాలు అందుకోనున్నారు. 2022%-%2023 విద్యాసంవత్సరానికి 58 బంగారు పతకాలు 2023%-%2024 విద్యా సంవత్సరానికి 63 బంగారు పతకాలు అందించనున్నాం. మొత్తం ఈ స్నాతకోత్సవంలో 121 బంగారు పతకాలు విద్యార్థులు అందుకుంటారు. రికార్డు స్థాయిలో పీహెచ్డీ పూర్తి చేసిన 1261 మంది విద్యార్థులు పట్టాలు అందుకుంటారు. నవంబర్ 1వ తేదీ 2023 నుంచి 12వ తేదీ ఆగస్టు 2025 వరకు పీహెచ్డీలు పూర్తి చేసిన వారిలో 1261 మంది దరఖాస్తు చేసుకున్నారు. 83వ కాన్వొకేషన్ లో పీహెచ్డీ పట్టాలు పొందిన వారి సంఖ్య 979.. తో పోలిస్తే... ప్రస్తుతం 84వ కాన్వొకేషన్ లో పీహెచ్డీలు తీసుకునే వారి సంఖ్య 282 పెరిగింది. ప్రస్తుతం మనకున్న సమాచారం ప్రకారం ఒకే స్నాతకోత్సవంలో 1261 పీహెచ్డీ డిగ్రీలు అందజేయటం ఓ రికార్డు. ఇంతకు ముందు ఉస్మానియా విశ్వవిద్యాలయమే అత్యధికంగా 1026 పీహెచ్డీ డిగ్రీలు అందజేసింది. 108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్ట మొదటి సారిగా గౌరవ కులపతి గవర్నర్ పేరుతో గిరిజన విద్యార్థులకు ఆంగ్లంలో అత్యుత్తమ పీహెచ్డీ డిగ్రీకి బంగారు పతకాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ గా తమ విశిష్ట సేవలందిస్తున్న దేవసేన తన తండ్రిగారి పేరుతో బంగారు పతకాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఎంబీఏ ఫైనాన్స్ లో ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకాన్ని ఈ ఏడాది నుంచి అందిస్తున్నామని చెప్పారు. కేవలం పీహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకి గ్రహీతలను మాత్రమే స్నాతకోత్సవం జరిగే ఠాగూర్ ఆడిటోరియంలోనికి అనుమతిస్తున్నాం. స్థలాభావం వల్ల వారి తల్లిదండ్రులు, జీవిత భాగస్వాములకు ఠాగూర్ ఆడిటోరియం పక్కనే మరో డిజిటల్ తెరపై చూసే వెసులుబాటు కల్పిస్తున్నాం. స్నాతకోత్సవం జరిగే ఠాగూర్ ఆడిటోరియంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించటం లేదు. మొబైల్ ఫోన్ల డిపాజిట్ల కోసం ఎలాంటి ఏర్పాట్లు వర్శిటీ చేపట్టడం లేదు. సొంతంగా ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి. ఫొటోలు, సెల్ఫీ పాయింట్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వర్శిటీ చేపడుతోంది. కార్యక్రమం ముగిసిన మరుసటి రోజే ఫొటోలు ఓయూ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశాం. చిన్న పిల్లలను వెంటతీసుకురావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో 84వ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు ఒక్కో మీడియా హౌజ్ నుంచి ఒక్కో ప్రతినిధికి అవకాశం కల్పిస్తాం. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నేరుగా పీఆర్ఓ కార్యాలయం ద్వారా ఆయా మీడియా సంస్థలకు అందజేస్తాం. మీడియా సమావేశంలో ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితేంద్ర కుమార్ నాయక్, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య శశికాంత్ ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో భారీ వర్షం
### కొన్ని కాలనీలకు రాకపోకలు బంధు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 13(సాక్ష్యం)** నల్గొండ జిల్ల మిర్యాలగూడ పట్టణం లో భారీ వర్షం కురిసింది ఈ వర్షానికి పట్టణంలో పలు ప్రాంతాలు జల మాయం అయ్యాయి సాయంత్రంనుండి కూరుస్తున్న వానలకు సాగర్ రోడ్ ఫ్లైఓవర్ కాడ గుంతలకాడ నీరు ఆగి వచ్చిపోయే వాహనాదారులు ఇబంది ఎదురుకుంటున్నారు వివేకానంద కాలనీ రోడ్ పూర్తిగా జల దిగ్బంధం అయింది కాలనీ వాసులు పలు మార్లు అధికారులకు వినతిపత్రం అందించిన వర్షం పడినపుడు రోడ్డుపై నీరు ఆగకుండా ఎటువంటి చర్య తీసుకోలేదు అంటున్నారు మిర్యాలగూడ ఏరియా లో కొన్నిచోట్లా పంటపొలాలు నీట మునిగయని రైతులు కంట తడిపేడుతున్నారు

# కెసిర్ పై అభిమానాని చాటుకున్న రైతు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్ట్ 13(సాక్ష్యం)** నల్గొండ జిల్లా దామార్చేల్లా మండలం ఫణిష్ పహాడ్ గ్రామానికి చెందిన యువరైతు రాతల రమేష్ నాయక్ తన పొలం లో వరి నాట్లు వేస్తూ కెసిర్ పేరు రాసి తన అభిమాన్నని చాటుకున్నాడు కె సి ర్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు రైతులకు సకాలంలో ప్రభుత్వ పధకాలు అందేవని 24 గంటల ఉచిత విద్యుత్ రైతు బీమా రైతు బంధు వంటి పధకాలు అందుబాటులో ఉండేవని యూరియా కొరత లేకుండా చూసేవారని రమేష్ నాయాక్ తెలిపారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.?
### ప్రజల, మూగజీవాల ప్రాణాలతో చెలగాటం



**నంగునూరు ఆగస్ట్ 13(సాక్ష్యం)** ముండ్రాయి నుంచి సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది. విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ సంబంధించిన ఎర్త్ రార్డ్స్ కు ఏటువంటి జాలి లేకుండా ఉండడం తో జనావాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# మైసమ్మ పోతుల మూలంగా ఇబ్బందులు
### - మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి





**తొగుట ఆగస్ట్ 13(సాక్ష్యం)** మైసమ్మ దేవత పేరు మీద విడిచిన దున్నపోతుల మూలంగా ప్రజలకు ఇబ్బందులు తలె త్తుతున్నాయని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మైసమ్మ పోతు దాడి లో గాయపడ్డ లింగపూర్ కు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు జీడిపల్లి యాదగిరి ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాలుగా మైసమ్మ పోతుల దాడి మూలంగా చాలా మందికి గాయాలయ్యాయని తెలిపారు. ఇటీవల మంతూర్ కు చెందిన గొర్రె తిరుపతి రెడ్డికి, వెంకట్రావుపేట శేఖర్, కిష్టయ్య, యాదగిరి తదితరులకు తీవ్ర గాయాలయ్యాయని ఆయన తెలిపారు. మైసమ్మ అమ్మవారి పేరున దున్నపోతులను విడిచి పెట్టిన వారు నేడు ఇలాంటి ప్రమాద సందర్భంలో తమవి కావని అంటున్నారని తెలిపారు. మంతూర్ గ్రామస్తులు ఒక దున్నపోతు ను పట్టుకొని కట్టేయడం జరిగిందన్నారు.. ఇప్పటికైనా మొక్కు ఉన్నవారు పండుగ చేసుకోవాలని కోరారు. దున్నపోతుల మూలంగా బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారని, వాహన దారుల వెంట కూడా పడుతున్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. దున్నపోతుల మూలంగా ఇబ్బందులు ఎదురవుతున్నందున వాటి స్థానంలో మేక పోతులను మొక్కుకోవాలని ఆయన కోరారు.. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తగరం అశోక్, నాయకులు బిక్కనూరి శ్రీశైలం, సంతోష్, బండారు స్వామీగౌడ్, జీడిపల్లి స్వామి, రాంబాబు తదితరులు ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మార్వో సరిత



**నంగునూరు ఆగస్ట్ 13(సాక్ష్యం)** నంగునూరు మండల కేంద్రంలో భారీ వర్షాల నేపథ్యంలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంగునూరు ఎమ్మార్వో సరిత , ఎంపీడీవో లక్ష్మప్ప అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంగునూరు మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్, అక్కెనపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక తహసీల్దార్ జి. సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప కలిసి పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. వాగు పరివాహక ప్రాంతాల్లో ఉండే రైతులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున వాగు మరింత ఉ ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, ప్రయాణికులు, స్థానికులు, రైతులు అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు. సరదా కోసమో, సెల్ఫీల కోసమో వాగులోకి దిగరాదని హెచ్చరించారు. వర్షాల వలన పంట నష్టం, ఆస్తి నష్టం సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ సరిత కోరారు. అనంతరం అక్కెనపల్లి వద్ద చెరువును పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలను వెంటనే ఖాళీ చేసి అందుబాటులో ఉన్న రైతు వేధికలో ఉ ండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ లింగం, జూనియర్ అసిస్టెంట్ మహేందర్ తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టంపై విద్యార్థులకు అవగాహన



**వెల్దుర్తి ఆగస్ట్ 13(సాక్ష్యం)** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో “నషా ముక్త భారత్” కార్యక్రమాన్ని బుధవారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కుకునూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా వెల్దుర్తి ఎస్ఐ రాజు మాట్లాడతు కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మద్యం, పొగాకు వంటి వ్యసనపదార్థాల నుండి దూరంగా ఉ ండే విధానాలు, వాటివల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు గురించి వివరించారు. ప్రత్యేకంగా యువతలో వ్యసనాల పట్ల అవగాహన పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవలని, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు చే నషా ముక్త భారత్ వ్యసన రహిత జీవనం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారాం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా

### టాప్ 2లోకి రోహిత్ శర్మ

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 756 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్ మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్‌తో గిల్ టాప్‌లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 736 రేటింగ్స్‌తో నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం.అయితే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో బాబర్ 751 రేటింగ్స్‌తో మూడో స్థానానికి పడిపోయాడు.

## కామన్వెల్త్ క్రీడలకు బిడ్- భారత ఒలింపిక్ సంఘం ఆమోదం

ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది.




ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# మాజీ క్రికెటర్ రైనాకు ఈడీ సమన్లు

### ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్ లో ఆరోపణలు



టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది.
సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లునూకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6 బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం.
ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు.
బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై, సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం.
ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిద అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

## బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే

ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో



ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

## టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం

### పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్

టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం ఎదుర్కొన్నామని పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. వెస్టిండీస్ బ్యాటర్ షై హోప్ పవర్ హిట్టింగ్ తమను కోలుకోలేకుండా చేసిందన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో వెస్టిండీస్ 202 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. షైహోప్(94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 120) సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/72), అబ్రర్ అహ్మద్(2/34) రెండేసి వికెట్లు తీయగా.. సయీమ్ ఆయుబ్, మహమ్మద్ నవాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాకిస్థాన్ 29.2 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సల్మాన్ అఘా(30), మహమ్మద్ నవాజ్(23 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు.పాకిస్థాన్ జట్టులో మొత్తం ఐదుగురు బ్యాటర్లు.. సయీమ్ ఆయుబ్(0), అబ్దుల్లా షఫీక్(0), మహమ్మద్ రిజ్వాన్(0), హసన్ అలీ(0), అబ్రర్ అహ్మద్(0) డకట్‌గా వెనుదిరిగారు. బాబర్ ఆజామ్(9)కూడా నిరాశపర్చాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(6/18) ఆరు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. గుడకేష్ మోతీ(2/37) రెండు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బాబర్ ఆజామ్.. బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచిందన్నాడు. 'ఈ పిచ్‌పై వరుసగా ఇది మూడో మ్యాచ్. ఈ విషయం మాకు తెలుసు. ఈ మ్యాచ్‌లో మేం 40 ఓవర్ల పాటు బాగా ఆడాం. వెస్టిండీస్‌ను



220 పరుగులకు కట్టడి చేయగలమని భావించాం. మా బ్యాటింగ్ మెరుగ్గా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ గెలుపు క్రెడిట్ షై హోప్‌దే. మా వ్యూహాలను సరిగ్గానే అమలు చేశాం. కొన్ని ఎడ్జ్‌లు మాకు కలిసి రాలేదు. కానీ షై హోప్ పవర్ హిట్టింగ్ మాత్రం అసాధారణం. మాకు ఐదుగురు బౌలర్లు లేరని మీరు విమర్శించవచ్చు. కానీ, సైమ్, సల్మాన్ బౌలింగ్ చేయగలరు. అబ్రార్‌తో ఆలస్యంగా బౌలింగ్ చేయించాలనుకున్నాను. కానీ వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటింగ్ వల్ల అతనితో బౌలింగ్ వేయించడం కుదురలేదు. సీల్స్ మమ్మల్ని కట్టడి చేశాడు. ఈ మ్యాచే కాదు ఈ సిరీస్ ఆసాంతం రాణించాడు. ఆరంభంలోనే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయాం. అదే మా పతనాన్ని శాసించింది.'అని రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.



# పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విండీస్

### 2-1తో మూడు వన్డేల సిరీస్ విండీస్ వశం

వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్‌ను దక్కించుకుంది.సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో విండీస్ సత్తా చాటింది. సిరీస్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్‌పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది.కాగా, ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్‌ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు. ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హోప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హోప్ ఒక్కడే పాక్‌పై 28 రన్స్‌తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు.విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్‌కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. ఆనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకెశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు.పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో వెస్టిండీస్ ఇంత పెద్ద స్కోరును చేరుకోవడంలో కెప్టెన్ షాయ్ హోప్ కీలక పాత్ర పోషించాడు. అతను బ్యాటింగ్‌తో తన జట్టును ముందుండి నడిపించాడు. షాయ్ హోప్ సెంచరీ చేశాడు. ఇది వన్డే క్రికెట్‌లో అతనికి 18వది, పాకిస్తాన్‌పై అతని రెండవ సెంచరీ. షాయ్ హోప్ కేవలం 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. కెప్టెన్ హోప్ విధ్వంసక బ్యాటింగ్ కారణంగా, మొదటి 42 ఓవర్లలో 6 వికెట్లకు 185 పరుగులు చేసిన వెస్టిండీస్ జట్టు చివరి 8 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 109 పరుగులు జోడించింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు 295 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి క్రికెట్ యుగంలో ఈ లక్ష్యం అసాధ్యం కాదు. కానీ, వెస్టిండీస్‌పై దానిని ఛేదించడంలో పాకిస్తాన్ చాలా కష్టపడింది, మొత్తం జట్టు కలిసి 100 పరుగులు కూడా చేయలేకపోయింది, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం గురించి చెప్పనక్కర్లేదు. మూడవ వన్డేలో, పాకిస్తాన్ జట్టు 92 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 202 పరుగుల తేడాతో గెలిచింది. ఇది పరుగుల పరంగా పాకిస్తాన్‌పై అతిపెద్ద ఓటమిగా నిలిచింది. ఈ సందర్భంలో, 2015లో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన వన్డేలో 150 పరుగుల తేడాతో ఓడిపోయిన రికార్డును అది బద్దలు కొట్టింది.వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ 200౦ పరుగులు సాధించి విజయం నమోదు చేయడం ఇది నాల్గవసారి. కెప్టెన్ షాయ్ హోప్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించగా, జేడెన్ సీల్స్ బంతితో విధ్వంసం సృష్టించాడు. అతను ఒంటి చేత్తో పాకిస్తాన్ జట్టులో సగం మందిని పెవిలియన్ చేరాడు. అతను 7.2 ఓవర్లలో 18 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాకిస్తాన్‌తో జరిగిన మూడో వన్డేను వెస్టిండీస్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా గెలుచుకుంది. ఈ విధంగా, వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను కోల్పోకుండా 34 ఏళ్లుగా పాకిస్తాన్ నెలకొల్పిన రికార్డును మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీలో బద్దలు కొట్టింది. 1991 తర్వాత పాకిస్తాన్‌పై వెస్టిండీస్ తన తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ శతాబ్దంలో అంటే 2000 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా పాకిస్తాన్‌పై వెస్టిండీస్ సాధించిన తొలి సిరీస్ విజయం కూడా ఇదే కావడం గమనార్హం.

# పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దు

### మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ అన్నాడు. సరిహద్దుల్లో సైన్యం పోరాడుతున్న సమయంలో పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటం సమంజసం కాదన్నాడు. దేశం కంటే ఏదీ ముఖ్యం కాదని అభిప్రాయపడ్డాడు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆసియాకప్ 2025 వేదికగా జరిగే భారత్-పాక్ మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లను యువరాజ్ సింగ్ సారథ్యంలో భారత లెజెండ్స్ బహిష్కరించింది. సెమీఫైనల్ చేరిన తర్వాత కూడా పాక్‌తో ఆడలేక టోర్నీ నుంచి వైదొలిగింది. దాంతో ఆసియాకప్ 2025పై అందరి దృష్టి నెలకొంది. సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. భారత్, పాక్ జట్లు సెప్టెంబర్ 14న తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇరు జట్లు మొత్తం మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. పాక్‌తో ఆడే విషయంపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన హర్భజన్ సింగ్.. పాకిస్థాన్‌తో ఆడవద్దని బీసీసీఐకి సూచించాడు. ఒక్క మ్యాచ్ ఆడకపోతే పోయేదేం లేదన్నాడు.'ఏది ముఖ్యమో.. ఏది కాదో తెలుసుకోవాల్సిన అవసరం బీసీసీఐకి ఉంది. నా వరకైతే.. సరిహద్దుల్లో పోరాడే సైనికులే ముఖ్యం. వారి త్యాగాల వల్ల దేశంలో మనమంతా హాయిగా ఉండగలుగుతున్నాం. సైనికుల త్యాగాలతో పోల్చితే పాక్‌తో మ్యాచ్ అనేది చాలా చిన్న విషయం. భారత ప్రభుత్వ వైఖరి కూడా అలానే ఉంది. బార్డర్‌లో సైన్యం పోరాడుతున్న వేళ పాక్‌తో క్రికెట్ ఆడటం సమంజసం కాదు. పెద్ద పెద్ద



సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. వాటితో పోలిస్తే క్రికెట్ చాలా చిన్న విషయం. ఎప్పుడైనా సరే దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ ఆటగాడు, యాక్టర్‌కు అయినా గుర్తింపు రావడానికి ఈ దేశం ప్రధాన కారణం. ఇతర వృత్తిలో ఉన్నా దేశం కంటే ఎవరూ గొప్ప కాదు. దేశానికి ఇచ్చే ప్రాధాన్యతతో పోల్చినప్పుడు.. ఒక్క క్రికెట్ మ్యాచ్ ఆడకపోతే ఏమీ కాదు. బోర్డర్‌లో మన సైనికులు నిరంతరం కాపు కాస్తూ.. శత్రు దేశంతో పోరాడుతున్నారు. వారు ఎప్పుడు ఇంటికి వస్తారా? అని వారి కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్న క్రమంలో మనం ఆ దేశంతో క్రికెట్ ఆడాలా?'అని హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు.

## జహీర్ ఖాన్‌పై వేటుకు లక్నో సూపర్ జెయింట్స్ సిద్ధం!

### భారీ మార్పులు చేయనున్న యాజమాన్యం

ఐపీఎల్ 2026 వేలానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్.. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారి పట్టడంపై టీమ్ ఓనర్ సంజీవ్ గోయెంకా ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు సపోర్ట్ స్టాఫ్‌ను మార్చాలని టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది.లక్నో సూపర్ జెయింట్స్ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్‌తో పాటు టీమ్ కన్సల్టెన్సీ జహీర్ ఖాన్‌పై వేటు వేసేందుకు ఆ జట్టు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే బౌలింగ్ కోచ్‌గా భరత్ అరుణ్‌ను లక్నో నియమించుకుంది. జహీర్ ఖాన్ స్థానంలో కొత్త కన్సల్టెంట్ కోసం అన్వేషణ మొదలు పెట్టినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి.ఐపీఎల్ 2022 సీజన్‌లో లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్ జెయింట్స్..ఇప్పటి వరకు 4 సీజన్లు ఆడింది. ఇందులో రెండు సార్లు ప్లే ఆఫ్స్ చేరింది. ఈ రెండు సార్లు టీమ్ మెంటార్‌గా గౌతం గంభీర్ ఉ



న్నాడు. ముందు గంభీర్.. ఆ తర్వాత కేఎల్ రాహుల్ జట్టును వదిలేసారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్ల రికార్డ్ ధరకు లక్నో కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. గంభీర్ తర్వాత లక్నో కన్సల్టెంట్‌గా జహీర్ ఖాన్ బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరలేకపోయింది. మరోవైపు సంజీవ్ గోయెంకా లక్నో ఫ్రాంచైజీ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. సౌతాఫ్రికా 20 లీగ్, హండ్రెడ్ లీగ్‌తో పాటు ఫుట్‌బాల్ లీగ్స్‌లో గోయెంకా గ్రూప్ పెట్టుబడులు పెట్టింది. దాంతో ఈ మూడు క్రికెట్ జట్లను చూసుకునేందుకు ఒకే కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని గోయెంకా నిర్ణయించుకున్నారు. దాంతోనే జహీర్ ఖాన్‌కు ఉద్వాసన పలికి కొత్త కన్సల్టెంట్ కోసం అన్వేషణ ప్రారంభించారు. జహీర్ ఖాన్‌పై వేటు వేయడాన్ని ఆ జట్టు వర్గాలు ధ్రువీకరించాయి. సంజీవ్ గోయెంకా డబ్బులు బాగా ఖర్చు పెట్టినా.. తక్షణ ఫలితాలను ఆశిస్తాడు. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్.. గోయెంకా నుంచి ఇబ్బందులు ఎదుర్కొని జట్టును వీడాడు. హెడ్ కోచ్‌తో పాటు జహీర్ ఖాన్ స్థానంలో ఎవర్ని తీసుకుంటాడా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది..

## మోతెవరి లవ్ స్టోరీ' బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో హీరో అనిల్ గీలా

భారత దేశపు అతిపెద్ద ఓటీటీ ప్లాట్ ఫాం అయిన ZEE5 తెలుగు గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతెవరి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఆగస్టు 8న ప్రీమియర్ అయిన సంచలనాత్మక స్పందనను దక్కించుకుంది. శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, మై విలేజ్ షో బ్యానర్‌లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ 'మోతేవారి లవ్ స్టోరీ'ని నిర్మించిన సిరీస్ ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో మంగళవారం బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.

అనిల్ గీలా మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ'ని సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్ అందరికీ థాంక్స్. ఈ సిరీస్ చూస్తే మన ఇంట్లో జరిగే కథలానే అనిపిస్తుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన ZEE5 టీంకు థాంక్స్. వీలైనంతగా మా సిరీస్‌ను అందరూ సపోర్ట్ చేయండి. మేం ఎంతో కష్టపడి ఇక్కడి వరకు వచ్చాం. ఎన్నో నిద్రలేని రాత్రులు కూడా గడిపాం. మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది. మేం ఇలానే కష్టపడుతూనే ఉంటాం. ఇలానే ఆడియెన్స్ మా అందరినీ సపోర్ట్ చేయండి. మా సిరీస్ గురించి స్టాలిన్ చిత్రంలో చెప్పినట్టుగా ఓ ముగ్గురుకి చెబుతూ వెళ్లండి. ఇండియాలోనే ZEE5లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ZEE5ని సబ్ స్కెబ్ చేసుకోండి. మా సిరీస్‌ను చూడండి' అని అన్నారు.

ZEE5 తెలుగు వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయి తేజ్ మాట్లాడుతూ .. 'అనిల్ యూట్యూబ్ నుంచి ఓటీటీ వచ్చాడు.. ఇక ఓటీటీ నుంచి సిల్వర్ స్క్రీన్‌కు వెళ్లాలి. తెలంగాణ నుంచి ఇంకా అనేక మంది కళాకారులు బయటకు రావాలి. గంగాధర్ లిరిక్స్, శ్రీకాంత్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మా డైరెక్టర్ శివ ఈ సిరీస్ కోసం




చాలా కష్టపడ్డారు. అనిల్, వర్షిణి ఇలా అందరూ అద్భుతంగా నటించారు. పైరసీలో సిరీస్‌లను చూడకండి. సబ్ స్కెబ్ చేసుకుని చూడండి. ప్రతీ నెలా మంచి సిరీస్‌లతో ఆడియెన్స్ ముందుకు రానుంది' అని అన్నారు.

నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్ మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ చాలా కష్టపడ్డారు. ఇది మన తెలంగాణ కథ అయినా అందరూ చూసేలా తెరకెక్కించాం. ఇక ముందు మా నుంచి ప్రపంచ స్థాయి కంటెంట్ వస్తుంది' అని అన్నారు.

దర్శకుడు శివ కృష్ణ బుర్రా మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ' మా నాన్నకి అంకితం చేస్తున్నాను. మావి గల్ఫ్ బతుకులు.. గల్ఫ్ మెతుకులు. ఇందులోని ఫ్లాష్ బ్యాక్‌లో క్యాసెట్ సీన్‌ను నా జీవితంలో చూశాను. నాకంటే మా నాన్నకే సినిమాలంటే ఎక్కువగా ఇష్టం. సిరీస్ కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. శ్రీకాంత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ లేకపోయి ఉంటే ఈ సిరీస్ ఇంత గొప్పగా వచ్చేది కాదు. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డాడు. త్వరలో మరింత పెద్ద హీరో అవుతాడు. వర్షిణి, మాన్సీ అందరూ అద్భుతంగా నటించారు. ఆడియెన్స్ చూపిస్తున్న ప్రేమకు నేను ఎప్పుడూ దాసోహమ'ని అన్నారు.

హీరోయిన్ వర్షిణి మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ'లో నాకు అవకాశం ఇచ్చిన శివ గారికి, మధుర శ్రీధర్ గారికి, ZEE5 టీంకు థాంక్స్. అనిల్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా అందరినీ శ్రీకాంత్ అద్భుతంగా చూపించారు' అని అన్నారు.

కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ' కోసం టీం అంతా కలిసి కష్టపడ్డాం. ఎక్కడా కూడా మేం కాంప్రమైజ్ కాలేదు. ప్రతీ లోకేషన్‌ను అందంగానే చూపించానని అనుకుంటున్నాను. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన అనిల్, శివలకు థాంక్స్' అని అన్నారు.

కొరియోగ్రాఫర్ ప్రశాంత్ మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ'లో నాకు అవకాశం ఇచ్చిన శివన్నకి, అనిల్ అన్నకి థాంక్స్. అనిల్ అన్న అద్భుతంగా నటించాడు. ఏలదరియా పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తెరపై చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన టీంకు థాంక్స్' అని అన్నారు.

నటి మాన్సీ మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ' విషయంలో మాకు ప్రకృతి ఎంతో సహకరించింది. నన్ను నమ్మి ఇంత మంచి పాత్రను ఇచ్చిన శివన్నకి థాంక్స్. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరి కష్టం వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. వర్షిణి, అనిల్ అందరూ బాగా నటించారు' అని అన్నారు.

లిరిక్ రైటర్ గంగాధర్ మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ'లో అద్భుతమైన పాటలు రాసే అవకాశం ఇచ్చిన శివన్నకి, అనిల్ అన్నకి థాంక్స్. చరణ్ అన్న అద్భుతమైన సంగీతం ఇచ్చారు. ఆ శివుడి అండదండలు ఉన్నందు వల్లే ఈ సిరీస్ ఇంత గొప్ప విజయాన్ని అందుకుంది' అని అన్నారు.

నటుడు మల్లారెడ్డి మాట్లాడుతూ .. 'చిన్న ఫోన్‌లతో స్టార్ట్ అయిన 'మై విలేజ్ షో' ప్రయాణం ఇప్పుడు సిరీస్ వరకు వచ్చింది. డైరెక్టర్ శివ తీసిన తీరు చూస్తుంటే ఇది సిరీస్‌లా కాకుండా గొప్ప సినిమాగా అనిపించింది. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసం నిరంతరం కష్టపడ్డాడు. శ్రీకాంత్ గారి విజువల్స్, ఫ్రేమ్స్ చూస్తుంటే అద్భుతమైన సినిమాలా అనిపించింది. నేను నాలుగు రోజులే షూటింగ్ చేసినా కూడా ఈ సిరీస్ గొప్ప విజయం సాధిస్తుందని అనిపించింది. చరణ్ అద్భుతమైన పాటలు, ఆర్ఆర్ అందించారు. ఇంత గొప్ప ప్రాజెక్టులో నాకు అవకాశం ఇచ్చిన అందరికీ థాంక్స్' అని అన్నారు.

నటుడు సదన్న మాట్లాడుతూ .. ''మోతెవరి లవ్ స్టోరీ'ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నర్సింగ్ యాదవ్ అలియాస్ పులి అనే పాత్రను ఇచ్చిన శివ గారికి థాంక్స్. నాకు నవ్వించడమే తెలుసు. కానీ ఇందులో నాతో ఓ కొత్త పాత్రను చేయించారు. అందుకు శివ గారికి థాంక్స్. శ్రీకాంత్ కెమెరా వర్క్ అద్భుతంగా వచ్చింది. అనిల్ చక్కగా నటించాడు. అనిల్ రియల్ లైఫ్‌లోనూ హీరో. ఆయన భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. మా నిర్మాతలు మధుర శ్రీధర్, శ్రీకాంత్, ZEE5 టీంకు థాంక్స్' అని అన్నారు.

## కూలీ, వార్-2 లకు పోటీగా

# ధూమకేతు

### బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ

ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ-పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ- పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు-



అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు- మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్ట్ -టైమ్ జోడీ కదుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.

## 'త్రిబాణధారి బార్బరిక్' ట్రైలర్‌తో అంచనాలు పెంచేసిన చిత్రయూనిట్

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్



యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆగస్ట్ 22న విడుదల కాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను కాసేపటి క్రితమే రిలీజ్ చేశారు. 'చూడు బార్బరికా.. ఈ యుద్ధం నీది.. ధర్మ ధ్వజం రెపరెపలాడాలంటే అధర్మం చేసే వారికి దండన లభించాలి'.. 'అనగనగా అందమైన తోట.. ఆ తోటలో తోటమాలి అందంగా పెంచుకుంటున్న ఓ గులాబి మొక్క.. నేను చెప్పిన ఆ కథలో తోటమాలి సామాన్యుడు అనుకుంటే పొరపాటే'.. అంటూ ట్రైలర్‌ను కట్ చేసిన తీరు, లవ్ స్టోరీ, తాత మనవరాలి ట్రాక్ ఇలా అన్నీ పర్‌ఫెక్ట్‌గా చూపించారు. 'పాలల్లో నీళ్లే కలుపుత.. విషం కలుప' అంటూ ఉదయభాను మీద పవర్ ఫుల్ సీన్లను చిత్రీకరించినట్టుగా కనిపిస్తోంది. మిస్సింగ్ కేసు, మర్డర్ కేసు చుట్టూ ఈ 'బార్బరిక్' కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇక విజువల్స్, మ్యూజిక్, ఆర్ఆర్ ఇలా అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయని అర్థం అవుతోంది. ఈ చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఇక ఇందులో సత్య రాజ్‌ని చూస్తుంటే ఓ యోధుడిలా, ఓ సాధారణ వ్యక్తిలా కనిపిస్తున్నారు. ఇక మోహన్ శ్రీ వత్స తన మేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ పురాణ కథకి, ప్రస్తుతం జరుగుతున్న సామాజిక సమస్యల్ని లింక్ చేస్తూ కథను అద్భుతంగా తెరకెక్కించినట్టుగా అనిపిస్తోంది. ఈ కథలో సత్య రాజ్, సత్యం రాజేష్, వశిష్ట సింహా, ఉదయ భాను, సాంచీ రాయ్ ఇలా అందరూ అద్భుతమైన పాత్రలను పోషించినట్టుగా కనిపిస్తోంది. ట్రైలర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. ఈ మూవీని ఆగస్ట్ 22న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

## 'వార్ 2' కథలోని సీక్రెట్స్ రివీల్ చేయకండి.. స్పాయిలర్‌లకు హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్

ఇండియన్ ఐకానిక్ స్టార్‌లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లతో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన చిత్రం 'వార్ 2'.



అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ 'వార్ 2' మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. ''వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్ పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి.. స్పాయిలర్‌లను ఆపండి.. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు. 'వార్ 2' రేపు (ఆగస్ట్ 14) ప్రపంచవ్యాప్తంగా హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది.

## గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి




సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

## పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

### రాజసాబ్ విడుదలపై ప్రభావం

టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే




వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేకపోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756